సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
ఆదివారం | 10 నవంబరు 2024
పేజీలు 8

### శ్రీశైలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు

# ప్రత్యేక పూజలు

- సీఎంకు పూర్ణకుంభ స్వాగతం



ఆలయ ధ్వజస్తంభానికి నమస్కరించుకుంటున్న సీఎం

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** ద్వాదశాలలో రెండవ జ్యోతిర్లింగం,ఆరవ అష్టాదశ శక్తిపీఠం..ఇలలో వెలసిన కైలాసంగా ప్రసిద్ధి చెందిన శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల ను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు దర్శించుకుని ప్రత్యే క పూజలు నిర్వహించుకున్నారు. ఆలయ

మిగతా 2లో

- తిరుమల తరహాలో శ్రీశైలం అభివృద్ధి
- రాష్ట్ర పర్యాటక రంగంలో అద్భుత ఆవిష్కరణ "సీ ప్లేన్"
- మార్చి నుంచి పర్యాటకులకు సీప్లేన్ అందుబాటులోకి తెస్తాం
- పర్యాటక రంగానికి ఇండస్ట్రీ హెూదా ఇచ్చాం
- శ్రీశైలం మాస్టర్ ప్లాన్ కొరకు మంత్రుల మాస్టర్ తో కమిటీ
- శ్రీశైలంలో విలేకరుల సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- రాష్ట్ర చరిత్రలో తొలిసారి సీ ప్లేన్ పర్యాటకాన్ని ప్రారంభించిన ఏపీ సీఎం

# తిరుమల తరహాలో శ్రీశైలం అభివృద్ధి



సీప్లైన్లో శ్రీశైలం చేరుకున్న సీఎం

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు

తిరుమల తరహాలో శ్రీశైలం అభివృద్ధి చెందుతుందని,రాష్ట్ర పర్యాటక రంగ చరిత్రలో "సీ ప్లేన్" ప్రవేశపెట్టడం అద్భుతమైన ఆవిష్కరణ అని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.శనివారం శ్రీశైలం పాతాళగంగ రోప్ వే ఎంట్రీ పాయింట్ వద్ద ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ...శ్రీశైలం ఇదొక దివ్య క్షేత్రం,పరమశివుని 12 జ్యోతిర్లింగాలలో శ్రీశైలం ఒకటి. ఈరోజు ఒక ముఖ్యమైన సీప్లేన్ కార్యక్రమం ఇక్కడ ప్రారంభించడం జరిగిందన్నారు.ఇది చాలా అదృష్టంగా భావిస్తున్నా,ఇదొక వినూత్నమైన కార్యక్రమం అన్నారు.ప్రకాశం బ్యారేజ్ నుంచి శ్రీశైలం వరకు సీప్లేన్లో ప్రయాణం చేయడం అద్భుతంగా ఉంది. శ్రీశైలం దక్షిణ భారతదేశంలో ఈ ప్రముఖ దేవాలయాన్ని దక్షిణకాశీగా పిలుస్తారు. మల్లికార్జునస్వామి భ్రమరాంబదేవి స్వయంభువులుగా కొలువై ఉన్నారని ప్రతి ఒక్కరి నమ్మకం విశ్వాసం.ఇక్కడ దర్శనం చేసుకుని ఇతర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి వస్తుంది.పరమ పవిత్రమైన విజయవాడ కనకదుర్గమ్మ సన్నిధిలో సీ ప్లేన్ ప్రారంభమై మరొక దివ్య క్షేత్రం శ్రీశైలంలో దిగడం అదృష్టంగా భావిస్తున్నాం అని తెలిపారు. శ్రీశైలం,మేజర్ న్యూస్:





పాతాళగంగ వద్ద సీఎంకు స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే బుడ్డా జిల్లా అధికారులు



రోప్ వే లో సీఎం చంద్రబాబు



సీ ప్లేన్ లో మంత్రులతో సీఎం చంద్రబాబు

# నామినేటెడ్ పదవుల్లో ఐదుగురికి చోటు

- ఉమ్మడి కర్నూలు,నంద్యాల జిల్లాల్లో నలుగురికి స్థానం
- కుడా చైర్మెన్‌గా సోమిశెట్టి వెంకటేశ్వర్లు
- కురుబ,వాల్మీకి,మైనార్టీ,రజక కార్పొరేషన్లకు దక్కిన పదవులు
- టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి,సీనియర్ నాయకుడు విష్ణువర్ధన్‌రెడ్డిలకు దక్కని పదవులు



సోమిశెట్టి వెంకటేశ్వర్లు



కప్పట్రాళ్ల బొజ్జమ్మ



అడ్వకేట్ సావిత్రమ్మ

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతి నిధి:** తెలుగుదేశం పార్టీ ఎన్ డీఏ కూటమి అధికారంలోకి వచ్చాక నామినేటెడ్ పదవుల భర్తీలో భాగంగా రెండవ విడ త రాష్ట్రవ్యాప్తంగా ప్రకటించా రు. రెండవ విడతలో సుమా రు 59కార్పొరేషన్లకు చైర్మన్ల ను నియమిస్తూ రాష్ట్ర ప్రభు త్వం జీవో విడుదల చేసింది. ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాలకు చెందిన 5మందికి నామినేటెడ్ పదవులు దక్కా యి. కూటమిలో పార్టీలైన టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీ లకు చెందిన వారు నామినేటె డ్ పదవులపై ఎన్నో ఆశలు పెట్టుకోగా రెండవవిడతలో 5మందికి స్థానం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. టీడీపీ నుంచి నలుగురికి చోటు కల్పించ గా, బీజేపీకి ఒక కార్పొరేషన్ పదవికి కేటాయించారు. కర్నూలు అర్బన్ డెవలన్‌మెం ట్ అథారిటీ చైర్మన్‌గా టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

మిగతా 2లో



మానివి దేవేంద్రప్ప



ముస్తాక్ అహ్మద్

### కప్పట్రాళ్ల వెంకటప్ప నాయుడు

# కులం పై జిల్లాలో చర్చ..?

- వాల్మీకి కార్పొరేషన్ చైర్మెన్‌గా కప్పట్రాళ్ల బొజ్జమ్మ ఎంపిక
- బొజ్జమ్మ వాల్మీకి కాదంటూ ప్రతిపక్షాల కుట్ర..
- బిసిలలో వెలిగిన కప్పట్రాళ్ల వెంకటప్ప నాయుడి కులాన్నే ప్రశ్నిస్తున్న వైనం..
- గత టీడీపీ హయాంలో వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ పదవి చేపట్టిన కప్పట్రాళ్ల బొజ్జమ్మ
- నాడు బోయలలో పుట్టిన మగాడు మా నాయుడు అన్నారు..
- నాడు లేని కులబేధం నేడు ఎందుకు వచ్చింది
- వాల్మీకులలో దొరల తెగకు చెందిన వారమని చెబుతున్న కప్పట్రాళ్ల బొజ్జమ్మ..
- కోసిగి,మాధవరం తదితరల కోవలో కప్పట్రాళ్ల దొరలు



వాల్మీకి కార్పోరేషన్ చైర్మన్‌గా ఎంపికైన కప్పట్రాళ్ల బొజ్జమ్మ

# రహస్య విచారణలో బోరుగడ్డ అనిల్



బోరుగడ్డ అనిల్

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** సోషల్ మీడియాలో మంత్రులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బోరుగడ్డ అనిల్‌ను కర్నూలులో విచారణ చేపట్టారు. 2022 లో హైదరాబాద్‌కు చెందిన బోరుగడ్డ అనిల్ నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్‌తోపాటు పలువురు టీడీపీ నాయ కులపై సోషల్ మీడియాలో తీవ్ర పద జాలంలో దూషించారు. దీంతో అప్పట్లో రాష్ట్రంలోని పలు పోలీసుస్టేషన్‌లో బోరు గడ్డ అనిల్‌పై కేసులు నమోదయ్యాయి. కర్నూలులోని 3వ పట్టణ పోలీసుస్టేషన్ లో ఐటీడీపీ అధ్యక్షుడు గట్టుతిలక్ కేసు పెట్టారు. ఈనేపథ్యంలోరాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బోరుగడ్డ అనిల్‌ను

మిగతా 2లో

సూర్య



# శ్రీశైలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక పూజలు

(మొదటి పేజీ తరువాయి)



ఆలయ ప్రాంగణంలో సీఎంతో మంత్రులు,ఎమ్మెల్యేలు



సీఎంకు స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని అందజేస్తున్న దృశ్యం

రాజగోపురం వద్ద అధికారులు అర్చక స్వాములు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆలయంలో ప్రధమంగా రత్నగర్భ గణపతిని దర్శించుకున్న సీఎంఅనంతరం శ్రీశైల మల్లికార్జున స్వామిని,శ్రీ భ్రమరాంబ అమ్మవారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించుకున్నారు.అనంతరం అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని ఆశీర్వచన మండపంలో ప్రధాన అర్చకులు,వేద పండితులు,అర్చక స్వాములు ఆశీర్వచనలు పలికి శేష వస్త్రం లడ్డు ప్రసాదాలతో ముఖ్యమంత్రిని సత్కరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి,దేవాదాయ కమిషనర్ సత్యానారాయణ స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని ముఖ్యమంత్రికి అందజేశారు. అలాగే మంత్రులు స్వామి అమ్మవార్లను దర్శించుకొ ని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు,రాష్ట్ర మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి అందులో దుర్గేష్ ఫారూఖ్,ఎంపీ బైరెడ్డి శబరి,పలువురు ఎమ్మెల్యే లు,జిల్లా అధికారులు ఉన్నారు.





# తప్పులేని ఓటరు జాబితాకు దరఖాస్తులు ప్రారంభం

**సి.బెలగల్ మేజర్ న్యూస్ :** కేంద్ర ఎన్నికల సంఘం అదేశాల మేరకు స్పెషల్ సమ్మరీ రివిజన్ 2025 లో భాగంగా కోడుమూరు నియోజకవర్గ ముసాయిదా ఓటర్ జాబితా కోసం శనివారం సి.బెళగల్ మండల వ్యాప్తంగా పోలింగ్ కేంద్రాల్లో బిఎల్వోలు ప్రజల నుంచి కొత్త ఓటర్ నమోదు కొరకు, ఓటర్ కార్డులో పేరు లేదా చిరునామా వివరాలలో మార్పుల కోసం అలాగే ఓటర్ జాబితాలో పేర్ల తొలగింపు కొరకు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. మండల వ్యాప్తంగా మొత్తం 31 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. కొత్త ఓటర్ నమోదు కొరకు 24 దరఖాస్తులు, ఓటర్ కార్డులో చిరునామా కొరకు 4, ఓటర్ కార్డులో పేరు తొలగింపు కొరకు 3 దరఖాస్తులు వచ్చాయని డిప్యూటీ తహసిల్దార్ పురుషోత్తముడు తెలిపారు.

# రహస్య విచారణలో బోరుగడ్డ అనిల్

(మొదటి పేజీ తరువాయి)






గేట్లు మూసి విచారణ చేస్తున్న పోలీసులు , 3వ పట్టణ పోలీసుస్టేషన్

గత నెలలో విజయవాడ పోలీసులు అరెస్టు చేసి సెంట్రల్ జైలుకు తరలించారు. అదే సమయంలో కర్నూలులో అనిల్‌పై కేసు ఉండటంతో శుక్రవారం అర్ధరాత్రి రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి కోర్టు వారెంట్ ద్వారా కర్నూలు 3వ పట్టణ పోలీసుస్టేషన్‌కు తీసుకవచ్చారు. బోరుగడ్డ అనిల్‌ను మూడురోజులపాటు విచారణ చేయనున్నారు. బోరుగడ్డ అనిల్‌ను 3వ పట్టణ పోలీసు స్టేషన్‌లో విచారణ చేస్తున్నారు. అయితే ఈ విచారణపై పలు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పోలీసులు బోరుగడ్డ అనిల్‌ను పాత్రికేయులకు, ఫిర్యాదిదారులను లోపలికి రానివ్వడం లేదు. విజయవాడలో జరిగిన మాదిరిగానే కర్నూలులో కూడా జరుగుతుందా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. విచారణపై పోలీసుల అలుకు పలుకు లేకపోవడంతో విచారణ ఎలా జరుగుతుందోనని జిల్లా అంతటా చర్చ సాగుతోంది.

# 104 ఉచిత వైద్య శిబిరం

**చాగలమర్రి, మేజర్ న్యూస్:** మండలంలోని ముత్యాలపాడు గ్రామ సచివాలయం-1లో శనివారం నిర్వహించిన ఫ్యామిలి డాక్టర్ ప్రోగ్రాంలో సుమారు 130 మందికి వైద్య సేవలు అందించినట్లు ముత్యాలపాడు పిహెచ్సి వైద్యాధికారిణి ఎస్.తస్లీమా సుల్తాన తెలిపారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడతు ప్రతి రెండవ, నాలగవ శనివారం నిర్వహించే ఫ్యామిలి డాక్టర్ కార్యక్రమానికి వివిధ అనారోగ్య కారణాలతో వస్తున్న గ్రామస్తులకు బిపి, షుగర్ తదితర రక్త పరీక్షలను నిర్వహించి. ఈసిజి పరిక్ష కూడా నిర్వహించి, వివిధ రకాల వైద్య సేవలందించి, వారికి మందులను ఉచితంగా అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు వెంకటేశ్వర్లు. సుబ్బారాయుడు, ఎంఎలౌచ్పి మనీషా, ఎఎన్ఎం శుభాషిణి, శ్రీలక్ష్మీదేవి, ఆశ వర్కర్లు రమాదేవి, పీరమ్మ, 104 సిబ్బంది పవన్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల తరహాలో శ్రీశైలం అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

ఒక మంచి ప్రదేశం ఒక అద్భుతమైన దృశ్యాలు చూస్తూ 40 నిమిషాల్లో విజయవాడ నుండి శ్రీశైలం చేరుకున్నాం.హెలికాప్టర్లు, విమానాల్లో తిరిగిన దానికన్నా నాకు ఇది ఒక కొత్త అనుభూతి అన్నారు.శ్రీశైలం పుణ్యక్షేత్రం దర్శించుకునేందుకు సాధారణ రోజుల్లో ఒక 25 వేల మంది వస్తున్నారు.వీకెండ్స్ లో అయితే 70 వేల వరకు, ముఖ్యమైన రోజులలో 1.50 లక్షల మంది సందర్శకులు వస్తున్నారు.ఇక్కడ పర్యటకానికి చక్కటి వనరులున్నాయి.ట్రాఫిక్ జాము, రోడ్లు సరిగా లేని పరిస్థితి,రెండు మూడు రోజులు ఉండడానికి వసతి ఇబ్బందులు ఉన్న పరిస్థితి వీటిని అధిగమించి ఒక దివ్య క్షేత్రంలో ఒక అనుకూలమైన ప్రదేశం ఇది.పర్యాటక రంగాన్ని ప్రమోట్ చేయాలి.తుమ్మల బైలు టైగర్ సఫారీ తయారు చేసుకోవాల్సిన అవసరం ఉంది. శ్రీశైలం అడవి ప్రాంతం వన్యప్రాణుల అభయారణ్యంలో ఉంది.ఇక్కడ పులులు, చిరుతపులులు ఇతర అడవి జంతువులు చాలా ఉన్నాయి. పర్యాటకులకు ఆసక్తి కలిగిస్తాయి. శ్రీశైలం డ్యాం నిండినప్పుడు నీరు వదిలితే పర్యాటక విహార యాత్రలో ఇదొక ఆహ్లాదకరమైన సన్నివేశం.దట్టమైన అడవుల మధ్యలో ఉన్న ఇష్టకామేశ్వరి అమ్మవారిని దర్శిస్తే కోరిన కోరికలు తీరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం.ఇక్కడ అక్కమహాదేవి గుహలు,చెంచుమహాలక్షి గుడి, మ్యూజియం,సాక్షి గణపతి గుడి, శివాజీ గుడి లాంటి ఎన్నో క్షేత్రాలు కలిపి శ్రీశైలంలో పర్యాటకం, ఆధ్యాత్మిక చింతనను పెంపొందిస్తాయి.ఇలాంటి వాతావరణం మరెక్కడా దొరకదు. తిరుమల,శ్రీశైలం లాంటి పుణ్యక్షేత్రాలు ప్రశాంత వాతావరణంలో ప్రకృతి ఒడిలో జీవిత కాలాన్ని మరింత పెంపొందిస్తాయి.2014-15 లో రూ. 47 కోట్లతో ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా,పర్యాటక కేంద్రంగా తయారు చేయాలని ముందుకు వెళ్లాం.రథాలు తిరగడానికి రోడ్లు వెడల్పు చేసాం,రింగ్ రోడ్డు ఏర్పాటు చేశాం.రోప్ వే తీసుకొచ్చాం.కానీ గత ఐదు సంవత్సరాలు అభివృద్ధి సాగలేదు.దోర్నాలలో నాగార్జునసాగర్ శ్రీశైలం టైగర్ రిజర్వ్ ఉంది.అక్కడ జంగిల్ హౌం కాటేజ్ లు అడ్వెంచర్ కార్యక్రమాలు ఎడ్యుకేషన్ నేచర్ పార్క్, కిడ్స్ పార్క్,మినీ జిమ్, ఆర్చరీ లాంటి అనేకమైన కార్యక్రమాలు ఉన్నాయి.ప్రకృతి పరంగా అనేక కార్యక్రమాలు చేయడానికి అనుకూలమైన ప్రదేశం ఇది.తుమ్మలబైలు నల్లమల జంగిల్ సఫారీ.తుమ్మలబయలు, రోళ్లమడుగు లోని జంగిల్,టైగర్ సఫారీ లాంటి నిర్మాణాలు శ్రీశైలం పుణ్యక్షేత్రానికి మరింత పర్యాటక, అధ్యాత్మిక శోభను అందిస్తామన్నారు.నల్లమల అభయరణ్యంలో ప్రకృతి ఒడిలో, వన్యప్రాణులను సంరక్షించుకుంటూ పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తాం.శ్రీశైలంలో మాస్టర్ ప్లాన్ రూపకల్పనకు కమిటీ ఏర్పాటు చేస్తాం.మంత్రులు పవన్,ఆనం, దుర్గేశ్,జనార్ధన్ రెడ్డితో కమిటీ ఏర్పాటు చేస్తాం.స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలు,జిల్లా కలెక్టర్,అటవీ, దేవాదాయ శాఖ సలహాలు తీసుకుని వీలైనంత త్వరగా నివేదిక తెప్పించుకొని ముందుకెళ్తాం.శ్రీశైలాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వంతో కలిసి ప్రత్యేక చర్యలు తీసుకుంటాం.సున్నిపెంట ప్రాంతాన్ని కూడా మంచి నివాస యోగ్యమైన ప్రాంతంగా, ఎడ్యుకేషన్ హబ్ గా అభివృద్ధి చేస్తాం.శ్రీశైలం తోపాటు 13వ శతాబ్దం నాటి గ్రాండ్ కెనాన్ ఆఫ్ ఇండియాగా ప్రపంచ ప్రసిద్ధి ప్రాంతం అయిన గండికోటను.. మరింత అభివృద్ధి చేస్తాం.ద్రావిడ ఇండో ఇస్లామిక్ పర్షియన్ వాస్తు కలలకు మారుపేరు అయిన గండికోటలో సాహస కార్యక్రమాలకు మంచి అవకాశాలు ఉన్నాయి. కేంద్ర పర్యాటక శాఖ సహకారంతో గండికోట పర్యాటక ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాం. గండికోట ప్రపంచంలోనే టాప్ 10 లో ఉంది.గండికోటను అభివృద్ధి చేస్తే సుందర పర్యాటక ప్రాంతంగా మారుతుంది. గండికోటలో కూడా సీప్లేన్ కార్యకలాపాలు ఉండేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.అమరావతి- శ్రీశైలం వరకు ఇవాళ సీప్లేన్ ట్రయల్ రన్ జరిగింది.మార్చి నుంచి కార్యకలాపాలు కొనసాగిస్తాం. కేంద్ర సహకారంతో సీప్లేన్ కార్యకలాపాలు విస్తృతం చేస్తాం. పర్యాటక రంగానికి ఇండస్ట్రీ స్టేటస్ ఇచ్చాం. గండికోట, శ్రీశైలం, లంబసింగి, ఋషికొండ, కాకినాడ, తిరుపతి.. ఇవన్నింటినీ కూడా కలుపుతూ టూరిజంను అభివృద్ధి చేయగలిగితే రాష్ట్రాన్ని టూరిజం పరంగా.. ప్రపంచానికే ఒక డెస్టినేషన్‌గా తయారు చేయవచ్చు. రాబోయే రోజుల్లో పర్యాటకం కోసం మనం వేరే ప్రాంతాలకు పోవడం కాకుండా.. వేరే ప్రాంతాల నుంచి ఇక్కడకు వచ్చే విధంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తాం. రాష్ట్రాన్ని ఒక టూరిజం డెస్టినేషన్ గా తయారు చేస్తాం నా జీవితంలో నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా.. బాధ్యతలు చేపట్టడం జరిగింది. మొన్నటి వరకు రాష్ట్రలో జరిగిన పాలన కారణంగా రాష్ట్రంలో అన్ని శాఖలు, వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయి. మొత్తంగా విధ్వంసం జరిగింది. బ్రాండ్ ఏపీ ఇమేజ్ దెబ్బతింది. రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేశారు. మొన్న జరిగిన ఎన్నికల్లో ప్రజలు గెలవాలని ఆశించాం. ప్రజలు గెలిచారు. మన ప్రభుత్వం కావాలని ఆకాంక్షించారు. రాష్ట్ర పునర్నిర్మాణం ప్రారంభం అయింది. అభివృద్ధి సంక్షేమం ఎన్డీఏ ప్రభుత్వానికి రెండు కళ్ళు. ఒకవైపు గతంలో జరిగిన నష్టాన్ని.. పూడుస్తూనే అభివృద్ధి దిశగా అడుగులేస్తున్నాం. అభివృద్ధి చేస్తే సంపద వస్తుంది. సంపద సృష్టితో సంక్షేమం అమలు అవుతుంది. ప్రజలు ఇచ్చిన ఆక్సిజన్ తో.. వెంటిలేటర్ లపై నుండి కొలుకున్నాం.ప్రస్తుతం రాష్ట్రములోని అన్ని రిజర్వాయర్లు 93 శాతం నీటిని నింపుకొని పుష్కలంగా ఉన్నాయి. నదుల అనుసంధానంతో రాష్ట్రంలో అన్ని రకాల వనరులను అభివృద్ధి చేయవచ్చు. పెన్నా గోదావరి వంశధార కలపాలని కృషి చేస్తున్నాం. పోలవరంలో 990 కోట్లతో మరల పార్లర్గా డయాఫ్రమ్ వాల్ కడుతున్నాం. రాయలసీమకు గోదావరి నీరు వస్తే పెద్ద మార్పు అవుతుంది. త్వరలోనే శుభవార్త చెబుతా. రాయలసీమకు ఉన్న వనరులు ఎక్కడా లేవు. సోలార్, విండ్, జల విద్యుత్ అభివృద్ధికి అవకాశం. కొప్పర్తి ఓర్వకల్లు పారిశ్రామిక వాడలతోపాటు డ్రోన్ సిటీ ఏర్పాటు చేస్తున్నాం. తద్వారా ప్రపంచానికే డ్రోన్ వినియోగము, పైలట్స్ ఇక్కడే తయారవుతారు. రాయలసీమలో ఇండస్ట్రీ పరంగా అన్ని రకాల వనరులున్నాయి. అందుకు తగ్గట్టు నీటి అవసరాలు కూడా ఉన్నాయి. నీటి అవసరాలను తీర్చేందుకు తగిన ప్రణాళికలను రూపొందిస్తున్నాం. ప్రాధాన్యత క్రమంలో ప్రణాళికా ప్రకారం రాష్ట్రంలో అన్ని ప్రాజెక్టులను పూర్తి చేస్తాం. 1995 సీఎం అంటే.. ఎలా ఉంటాడో ఇపుడు చూపిస్తాం..

**రాజకీయ ముసుగులో ఉన్న రౌడీలను వదలిపెట్టం. ఖబడ్దార్..! :** కొన్ని దుష్టశక్తులు..వారి రాజకీయ స్వలాభం కోసం సోషల్ మీడియాను ఇష్టానుసారం వాడుతున్నారు. అలాంటి వారిని వదిలి పెట్టం. ఐదేళ్లుగా అభివృద్ధి ఆగిపోయింది. ఏపీ బ్రాండ్ ను దెబ్బతీశారు.ఏపీని అప్పుల రాష్ట్రంగా మార్చారు. మర్యాదగా ఉంటే మర్యాదగా ఉంటాం. వైసీపీ నేతల కుటుంబ సభ్యుల మీద పోస్టులు పెట్టినా వదలం. ఆడబిడ్డల జోలికి వస్తే ఊరుకునేది లేదు. రౌడీయిజం చేస్తే సహించేది లేదు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠినంగా వ్యవహరిస్తాం. జగన్‌కు తల్లి, చెల్లి అంటే గౌరవం లేదు. మాకు సభ్యత, సంస్కారం ఉన్నాయి. మృగాలను ఎలా నిలువరించాలో మాకు తెలుసు. నా దగ్గర రౌడీలు, గూండాలు ఆటలు సాగవు. సోషల్ మీడియాలో ఇష్టానుసారం పోస్టులు పెడితే చర్యలు. రౌడీలు, ఆంబోతులను కట్టడి చేస్తాం. వ్యక్తిత్వ హననానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవు. మా ప్రభుత్వం లా అండ్ ఆర్డర్ ను ప్రభుత్వం పక్కాగా నిర్వహిస్తోంది. తప్పును తప్పుగా చూస్తాం, తప్పు చేసిన వాణ్ణి ఊరికే వదలమని ముఖ్యమంత్రి హెచ్చరించారు. ఈ పాత్రికేయుల సమావేశంలో కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రులు ఎన్ఎండి ఫరూక్, బీసీ జనార్దన్ రెడ్డి, కందుల దుర్గేష్, ఆనం రామనారాయణ రెడ్డి, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, ఎమ్మెల్యేలు బుడ్డా రాజశేఖర్ రెడ్డి, గౌరుచరితారెడ్డి, జయ నాగేశ్వర్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనం ఢీకొని

# వ్యక్తి మృతి



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తెలుగు వెంకటేష్

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** గోనెగండ్ల మండల పరిధిలోని గాజులదిన్నె ప్రాజెక్టు క్రాస్ రోడ్డు లో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బెళగల్ మండలం యనగండ్ల గ్రామానికి చెందిన తెలుగు వెంకటేష్(49) మృతి చెందినట్లు సీఐ గంగాధర్ తెలిపారు. పోలీసులు అందించిన సమాచారం మేరకు వివరాలు బెళగల్ మండలం యనగండ్ల గ్రామానికి చెందిన తెలుగు వెంకటేష్ కు భార్య అంజినమ్మ, ఇద్దరు కుతూళ్ళు, ఒక కుమారుడు ఉన్నారు. కూలీ పని చేసి జీవితం సాగించే కుటుంబం. అయితే గురువారం రాత్రి తన స్వగ్రామమైన యనగండ్ల కు వెళ్లి అక్కడ తన కుటుంబపనులు ముగించుకొని శనివారం ఉదయం యనగండ్ల నుంచి కొటకొండకు తన ద్విచక్రవాహనం(ఏపీ21 సీజే 5195) పై బయలు దేరాడు. అయితే గోనెగండ్ల మం డలం గాజులదిన్నె ప్రాజెక్టు క్రాస్ రోడ్డు దగ్గర అడ్డదాని వెంట వెలితే కోటకొండ గ్రామం దగ్గర అవుతుం దనే ఉద్దేశ్యంతో గాజులదిన్నె ప్రాజెక్టు క్రాస్ రోడ్డు దాటుతుండగా ఎవి గనూరు ఆర్టీసీ డిపోకు చెందిన బస్సు (ఏపీ 21 జెడ్ 0564) అతి వేగంగా అజాగ్రత్తగా వచ్చి తెలుగు వెంకటేష్ వెలుతున్న ద్విచక్ర వాహనంను డీ కొట్టింది. దీంతో తెలుగు వెం కటేష్ ఎగిరి రోడ్డు పై పడ్డాడు. దీంతో తలకు తీవ్రమైన గాయాలు అయ్యాయి. నోటి నుంచి చెవులు నుంచి తీవ్రరక్త స్రావం జరిగింది. దీన్ని గమనించిన అక్కడి వారు వెంటనే 108 కు ఫోన్ చేసి కోడుమూరుకు తరలించారు. అయితే రక్తం స్రావం తీవ్రకావడంతో మార్గమధ్యంలో తెలుగు వెంకటేష్ మృతి చెందాడు. బస్సు డ్రైవర్ గుగ్గిళ్ల రమణారెడ్డి పారి పోయారు. మృతుడి కుమారుడు తెలుగు బడేసాబ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



ప్రమదానికి కారణం అయిన ఆర్టీసీ బస్సు

# సారా బట్టీలపై దాడులు



సారా తయారు చే సే బట్టీని ధ్వంసం చేస్తున్న సిఐ సురేష్‌కుమార్‌రెడ్డి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** నాటుసారా తయారి బట్టీలపై దాడులు నిర్వహించి బట్టీలను, సారా తయారికి సిద్దంగా ఉన్న సారా బట్టీని ధ్వంసం చేసినట్లు సిఐ సురేష్‌కుమార్ రెడ్డి తెలిపారు. సిఐ వివరాల మేరకు రాబబడిన సమాచారం మేరకు మండలంలోని నల్లకాల్వ గ్రామ సమీప అటవీ ప్రాంతంలో సిబ్బందితో కాలిసి దాడులు చేయడం జరిగిందన్నారు. ఈ దాడుల్లో సారా తయారికి సిద్ధం చేసిన బట్టీని , సారా తయారికి సిద్దంగా ఉన్న 5 డ్రమ్ముల్లోని 750 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశామని తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు. సారా తయారు చేసినా, రవాణ చేసినా, విక్రయించినా చట్టరీత్యనేరమని, సారా తయారిని జీవనోపాధిగా కాకుండా సమాజంలో గౌరవంగా ఉండే వృత్తిని ఎన్నుకోవాలని అన్నారు. సారా అమ్మడం వల్ల ఉన్న ఊరిలో చుట్టపక్కల ప్రాంతాల్లో మీ పాటు మీ కుటుంబం చిన్నచూపుకు గురవుతుందని అన్నారు. సమాజంలో గౌరవంగా బతికి తమ గ్రామాలను బాగు చేసుకోవాలని, సారాకు సంబంధించిన సమాచారం ఏదైనా ఉంటే పోలీసులకు తెలియజేయాలని వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అన్నారు. ఈ దాడుల్లో సిఐతో పాటు సిబ్బంది శ్రీనివాసులు,బాలకృష్ణ, అమీర్, తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాలను ఉర్దూ హబ్‌గా మార్చుతాం



ఉర్దూ బృందానికి మెమోంటో, సర్టిఫికెట్లు అందజేసిన దృశ్యం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల ఉర్దూ సాహిత్య కమిటీ కార్వాన్-ఎ-ఉర్దూ ఆధ్వర్యంలో స్థానిక నేషనల్ పీజీ కళాశాలలో ఉర్దూ డే ఘనంగా నిర్వహించారు. కార్వానే ఉర్దూ చీఫ్ ప్యాట్రన్ నౌమాన్ అధ్యక్షత వహించిన ఈకార్యక్రమంలో అబ్దుల్ అజీజ్, అంజాద్‌బాషాలు వ్యాఖ్యాతలు వ్యవహరించారు. ముఖ్య అతిథులుగా టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు. ఈసందర్బంగా ఫిరోజ్ మాట్లాడుతూ రెండు రాష్ట్రాలలో ఇంత ఘనంగా ఉర్దూ డే జరిపి ఉర్దూ ఔన్నత్యాన్ని పెంచే విధంగా నంద్యాలలో జరపడం గర్వంగా ఉందన్నారు. తనతండ్రి మైనారిటీ శాఖామాత్యులు ఫరూక్ సహకారంతో ఉర్దూ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. నంద్యాల్లో ఉర్దూ కళాశాల స్థాపించి ఉర్దూ భాషాభివృద్ధికి ఎనలేని సేవ చేస్తున్న నేషనల్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఎస్ ఇంతియాజ్ అహమ్మద్‌కు రాష్ట్రస్థాయి ప్రతిష్టాత్మకమైన ఉర్దూ ఐకాన్ బిరుదు ప్రకటించారు. డాక్టర్ ఇంతియాజ్ అహమ్మద్ అస్వస్థత వల్ల రాలేకపోయారన్నారు. కార్వానే ఉర్దూ బృందం ఆయ న నివాసం వద్దకు వెళ్లి మెమోంటో, శాలువా ప్రశంసా పత్రం ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా డాక్టర్ నౌమాన్ మాట్లాడుతూ తాను అధ్యక్షతన ఉర్దూ భాషా దినోత్సవం జరగడం ఆనందంగా ఉందన్నారు. స్వాతంత్ర్య ఉద్యమానికి ఊపిరినింపిన భాష అన్నారు. అబ్దుల్ సమద్ మాట్లాడుతూ కార్వానే ఉర్దూ ఆధ్వర్యంలో ప్రధానం చేసిన ఉర్దూ రతన్ చాలా పారదర్శకంగా విద్యార్థులకు ఇచ్చిన మెడల్స్ ప్రతిభావంతులకు ఇచ్చినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో భాజాహుసేన్, అబ్దుల్ ఖాదర్, తదితరులకు మెమోంటో, ప్రశంసా పత్రాలను ప్రధానం చేశారు. కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షులు షేక్ అబ్దుల్ సమద్, ఇమాముల సంఘం అధ్యక్షులు హఫీజ్ అష్ఫద్‌బాషా, సిద్దిఖీ, కౌన్సిలర్ తమీమ్, కో ఆపరేషన్ మెంబర్ సయ్యద్ సలాముల్లా, తదితరులు పాల్గొన్నారు.

ఉచ్చులను స్వాధీనం చేసుకున్న

## అటవీ అధికారులు



అడవిలో ఉచ్చులను స్వాధీనం చేసుకుంటున్న అటవీ అధికారులు

**మహానంది, మేజర్‌న్యూస్:** మహానంది సమీపంలోని వ్యవసాయ కళాశాల వద్దనున్న కాశిరెడ్డినాయన ఆశ్రమం వద్ద వన్యప్రాణుల వేట కోసం ఏర్పాటు చేసిన ఉచ్చులను అటవీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పత్రికల్లో వచ్చిన కథనాలకు స్పందించిన అధికారులు శనివారం డిఆర్ఓ హైమావతి ఆధ్వర్యంలో అటవీ అధికారులు ఉచ్చులను స్వాధీనం చేసుకున్నారు. ఆమె మాట్లాడుతూ ఉచ్చులను ఏర్పాటు చేసిన వేటగాళ్ల కోసం అన్వేషిస్తున్నామని త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు. వన్యప్రాణులను వేటాడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

మహానంది క్షేత్రంలో

# అఘోరి పూజలు



అఘోరికి స్వాగతం పలుకుతున్న అధికారులు

**మహానంది, మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానందిలో అఘోరి పూజలు నిర్వహించారు. శనివారం క్షేత్రానికి వచ్చిన ఆమెకు ఆలయ మర్యాదలతో వేద పండితులు, అధికారులు స్వాగతం పలికారు. అనంతరం ఆమె శ్రీ కామేశ్వరీ సమేత మహానందీశ్వర స్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు ఆశీర్వదించి స్వామి వార్ల తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ సనాతన ధర్మం కోసం, హిందూ పరిరక్షణ కోసం లోక కళ్యాణార్థమై క్షేత్ర సందర్శనలు, పాదయాత్రలు చేస్తున్నానని అన్నారు. మహిళల రక్షణ కోసం ప్రత్యేక పూజలను నిర్వహిస్తున్నామని అన్నారు. వీరి వెంట ఏఈఓ మధు, సిబ్బంది మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# క్రైమ్ స్పాట్

## రాకెట్ పార్కులో చోరీ

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** నగరంలోని చిల్డ్రన్స్ పార్కులో ఉన్న రాకెట్ పార్కులో చిన్నపిల్లల కోసం ఏర్పాటు చేసిన వీడియో గేమ్స్ హార్డ్‌డిస్కులను గుర్తు తెలియని వ్యక్తి చోరీ చేశాడు. చోరీ విషయాన్ని గమనించిన పార్కు మేనేజర్ భన్వర్‌లాల్ శనివారం గత నెల 5వతేదీన చోరీ జరిగిందని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆయన ఇచ్చిన ఫిర్యాదు మేరకు 2వపట్టణ ఎస్ఐ మోహన్‌కిషోర్‌కుమార్‌రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## హొళగుందలో రేషన్ బియ్యం స్వాధీనం



స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యం

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** హొళగుందలోని ఈబీసీ కాలనిలో నివాసిస్తున్న రజాక్ కుమారుడు సలీం ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన (పిడిఎఫ్) రేషన్ బియ్యంను శనివారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రజల ద్వార కొనుగోలు చేసుకుని కర్నాటక ప్రాంతానికి అక్రమంగా తరలించడానికి నిల్వ ఉంచిన బియ్యంను సమాచారం మేరకు ఇంటిని సోదా చేసి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 28 బస్తాల రేషన్ బియ్యం 1360 కేజీల తూకం ఉన్నాయని బియ్యంను సీజ్ చేసి తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ బాలనరసింహులు తెలిపారు.

## దొంగతనం కేసులో నిందితులు అరెస్టు



దొంగతనానికి పాల్పడిన వ్యక్తులతో సిఐ హనుమంత నాయక్

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్:** కోవెలకుంట్ల మండలంలోని కంపమల్ల గ్రామంలో పలు దొంగతనాలకు పాల్పడి పగటి పూట దొంగతనాలు చేస్తున్న ఇద్దరు దొంగలను అరెస్టు చేసినట్లు కోవెలకుంట్ల సిఐ హనుమంతు నాయక్ తెలిపారు. సిఐ వివరాల మేరకు కోవెలకుంట్ల మండలం కంపమల్ల గ్రామానికి చెందిన శ్రీరాముల విజయభాస్కర్, శ్రీరాముల మౌలాలి అనే వ్యక్తులు వివిధ రకాల దొంగతనాలు చేసేవారు. కంపమల్ల గ్రామానికి చెందిన బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది. వారి నుంచి 3.5 తులాల బంగారం, రూ. 65 వేలు నగదు, వెండి పట్టీలు 5 జతలు, ఎల్ఈడి టీవీని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీటి విలువ దాదాపు రూ.4 లక్షలు ఉంటుందని తెలిపారు. కోవెలకుంట్ల మండలం కంపమల్ల గ్రామంలో ఎస్సీ కాలనీలో గత కొన్ని రోజుల నుంచి ఇళ్లల్లోని వ్యక్తులు కూలీ పనులకు వెళ్లిన తరువాత వారి ఇళ్లల్లో దొంగతనాలకు పాల్పడ్డారు. అలాగే దొర్నిపాడు మండలం కిష్టిపాడు గ్రామంలో దొంగతనానికి పాల్పడ్డారు. వీరిద్దరిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచినట్లు సిఐ తెలిపారు. గత కొంత కాలం నుంచి వీరిద్దరు పలు దొంగతనాల కేసుల్లో నిందితులుగా ఉన్నట్లు తెలిపారు.

## చికిత్స పొందుతూ కోలుకోలేక బాలుడు మృతి



**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** ఆటో తగలడంతో ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక రెడ్డి పోగు సంతోష్ కుమార్ అనే బాలుడు మృతి చెందాడని ఎస్సై సునీల్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు... లొద్దిపల్లె గ్రామంలో ని పాదువు భవనం దగ్గర శుక్రవారం ఉదయం 9.30 గంటల సమయంలో గ్రామానికి చెందిన రెడ్డి పోగు సంతోష్ కుమార్ (05)తండ్రి శేఖర్ రోడ్డు దాటుతుండగా ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన బోయ ఆనంద్ ఆటో డ్రైవర్ తన ఆటోను అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా అతివేగంగా నడుపుతూ సంతోష్ కుమార్ ను ఢీకొనగా రక్త గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా కోలుకోలేక మృతి చెందాడని మృతుడి తండ్రి సేకరించిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## టీడీపీలో కార్యకర్తలకు సముచిత స్థానం



సభ్యత్వ నమోదు నిర్వహిస్తున్న దృశ్యం

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** దేశంలోని అన్ని రాజకీయ పార్టీలలో కన్నా తెలుగుదేశం పార్టీలోనే కార్యకర్తలకు సముచిత స్థానం ఉందని మైనింగ్ కార్పొరేషన్ రాష్ట్ర మాజీ చైర్మన్ తిమ్మయ్యచౌదరి, సర్పంచ్ సలహాదారుడు మధుబాబుచౌదరి, పార్టీ మండల కన్వీనర్ తిరుపాల్‌నాయుడు అన్నారు. శనివారం గిరిగేట్ల గ్రామంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూ. 100లు చెల్లించి సభ్యత్వం తీసుకోవాలన్నారు. ప్రతి టీడీపీ కార్యకర్తకు రూ. 5లక్షలు బీమా సౌకర్యాన్ని కల్పించడం జరిగిందన్నారు. కార్యకర్తల సంక్షేమం కోసం మంత్రి నారా లోకేష్ ఎన్నో కార్యక్రమాలను తీసుకవచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బలరాముడు, బోలా మల్లికార్జున, బోలా భీమలింగ, సత్యప్రకాష్, మదీష్ పాల్గొన్నారు.

# డ్రోన్ హబ్ ఏర్పాటుకు స్థలం పరిశీలన



**ఓర్వకల్లు, మెజర్‌న్యూస్ :** ఓర్వకల్ మండలంలో డ్రోన్ హబ్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 300 ఎకరాలు కేటాయించిగా అందుకు అనువైన స్థలాన్ని డ్రోన్ ఫ్లయింగ్ కార్పొరేషన్ ఐఏఎస్, సిఎండి దినేష్ కుమార్, శనివారం పరిశీలించారు. ఆర్డిఓ సందీప్ కుమార్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్, మండల తహసీల్దార్ విద్యాసాగర్ లతో కలిసి ఏపీఐఐసీ పరిధిలోని ఓర్వకల్లు,పాలకొల్లు, కొమరోలు, చింతలపల్లె, సోమయాజులపల్లె, లోని భూములను పరిశీలించారు. పాలకొలను గ్రామంలో వాగు,కొమరోలు గ్రామంలో ఫారెస్ట్ ల్యాండ్, సోమయాజుల పల్లెలో విద్యుత్ హై టెన్షన్ స్తంభాలు, ఓర్వకల్లు లో విమానాశ్రయం, ఉండడం వలన కొద్దిగా ఇబ్బంది ఏర్పడుతుందని చింతలపల్లె గ్రామంలో ఏర్పాటుకు స్థలం అనుకూలంగా ఉన్నట్లు గుర్తించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, ఆయా గ్రామాల్లోని వీఆర్వోలు ఏపీఐఐసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అగ్రహారం ఆంజనేయస్వామికి విశేషంగా పూజలు


స్వామి వారికి పూజలు చేస్తున్న అర్చకుడు

**హొళగుంద, మేజర్‌న్యూస్ః** హొళగుందకు కిలో మీటర్ దూరంలో ఉన్న అగ్రహారం ఆంజనేయస్వామి దేవాలయంలో స్వామి వారికి కార్తీకమాసం శనివారం పూజలు విశేషంగా జరిగాయి.స్వామి వారికి ఉదయాన్నే అర్చకుడు వరదరాజస్వామి పంచామృతాభిషేకం, సుప్రభాతసేవా, మహమంగళాతి పూజలను చేసి స్వామి వారికి ఆకుల ఆలంకరణ చేశారు.భక్తులు అధిక సంఖ్యలో హజరై స్వామి వారికి ప్రత్యేకంగా పూజలు చేసి మోక్కుబడులు తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు అర్చకుడు తీర్థప్రసాదం అందించారు. ఆదేవిధంగా స్థానిక కోటాంజనేయస్వామి, బాలాంజనేయస్వామి దేవాలయంలో కూడా భక్తులు విశేషంగా పూజలు చేశారు. దేవాలయాల్లో భక్తుల సంది నెలకొంది.

# ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

## – జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్



మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలని జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ అన్నారు. శనివారం నగరంలోని ఆధునీకరించిన ట్రాఫిక్ పోలీసుస్టేషన్, కౌన్సిలింగ్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కర్నూలులు రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. ఆటోడ్రైవర్లు బాధ్యతయుతమైన డ్రైవింగ్ చేయాలన్నారు. ఆటోడ్రైవర్లు అన్ని పత్రాలను కలిగి ఉండాలన్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా ఆటోలను నిర్ణీత ప్రాంతాల్లో పార్కింగ్ చేయాలన్నారు. మైనర్లు వాహనాలు నడిపితే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు డీఎస్పీ జె.బాబుప్రసాద్, ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్, కర్నూలు పట్టణ సీఐలు రామయ్యనాయుడు, నాగరాజారావు, మురళీధర్‌రెడ్డి, మధుసూధన్‌గౌడ్, పవన్‌కుమార్, ట్రాఫిక్ ఆర్ ఎస్ఐ హుసేన్, ఆటో యూనియన్ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

### చిన్నారుల జబ్బులపై

# నిర్లక్ష్యం చేయవద్దు

## – కిమ్స్ కడల్స్ కన్సల్టెంట్ నియోనటాలజిస్ట్ డాక్టర్ హెచ్.ఎ.నవీద్



**కర్నూలు సిటీ, మేజర్‌న్యూస్:** పసిపిల్లల నుంచి చిన్నారుల వరకు వారికి వచ్చిన జబ్బులపై, ఇతర సమస్యలపై నిర్లక్ష్యం చేయకూడదని కర్నూలు కిమ్స్ కడల్స్ కన్సల్టెంట్ నియోనటాలజిస్ట్ డాక్టర్ హెచ్.ఎ.నవీద్ అన్నారు. శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. సకాలంలో టీకాలు వేయించాలన్నారు. చిన్నపిల్లల్లో టీకాలు చాలా కీలక పాత్ర వహిస్తాయన్నారు. రోగనిరోధక శక్తి పెంచడానికి ఈ టీకాలు ఎంతో దోహదపడతాయన్నారు. స్థానికంగా ప్రజల్లో అవగాహన లేకపోవడం వల్లే ఈ టీకాల మీద అపోహలు ఉన్నాయన్నారు. ప్రజల్లో టీకాల గురించి అవగాహన కల్పించడానికి ప్రతి సంవత్సరం నవంబర్ 10వతేదీన వరల్డ్ ఇమ్యునైజేషన్ డేను నిర్వహించడం జరుగుతుందన్నారు. టీకాలు వేసుకులానే ప్రజలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అన్ని ప్రభుత్వాసుపత్రులు, ఆరోగ్య కేంద్రాలు, గ్రామాల్లోని అంగన్‌వాడి కార్యకర్తల ద్వారా చాలా వరకు వ్యాక్సిన్‌లను ఉచితంగా అందజేస్తున్నారన్నారు. పిల్లలు మరియు మొత్తం సమాజం యొక్క ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రతి బిడ్డకు టీకాలు వేయించాలన్నారు.

# కాల్వబుగ్గకు శ్రీకృష్ణ చరనానంద భారతి స్వాముల రాక

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** కాల్వబుగ్గ రామేశ్వర స్వామి ఆలయం సన్నిధిలో వెలసిన మాత పూర్ణానందగిరి ఆశ్రమానికి ఈనెల 11న శ్రీకృష్ణ చర్నానంద భారతి స్వామి వస్తున్నట్లు ఆశ్రమం ఆశ్రమ కమిటీ నిర్వాహకులు చల్లా మాధవకృష్ణ శనివారం తెలిపారు. 1989లో శ్రీ యోగిని పూర్ణానందగిరి స్వామి ఆశ్రమాన్ని స్థాపించి నారు. ఆశ్రమం నిర్వహిస్తున్న యోగిని మాత పూర్ణానందగిరి స్వామి 2012 వ సంవత్సరంలో దైవ సన్నిధికి చేరారని ఆశ్రమ నిర్వాహకులు తెలిపారు. ఆశ్రమంలో శ్రీకృష్ణ చర్నానంద భారతి స్వామీ, శ్రీ యజ్ఞ వల్క రాజాశ్రమం, శ్రీ పూర్ణానంద ప్రబోధ ఆశ్రమ పీఠాధిపతిగా పట్టాభిషేక కార్యక్రమం ఆశ్రమంలో ఈనెల 11వ తేదీ జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమానికి ఏడు మంది పీఠాధిపతులు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి వివిధ గ్రామాల నుంచి భక్తులు ప్రజలు హాజరవుతారని, అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు ఆశ్రమ నిర్వాహకులు తెలిపారు.

# ముప్పై ఏళ్లకు ఇంటికి చేరుకున్న ఇమానియేల్

- ★ 28 ఏళ్ల వయస్సులో మతిస్థిమితం లేక తప్పిపోయి
- ★ నేపాల్ దేశంలో ఆనాథ శరణాలయం చేరుకుని
- ★ నా అనుకున్న వారు లేని సమయాన సొంతూరొచ్చి



**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** అమ్మ నాన్న లేరు.. తోడ పుట్టిన వారు కూడా ఓ తోబుట్టువు తప్ప అందరూ లోకం విడిచి వెళ్ళారు.. మతి స్థిమితం లేక తన 28 ఏటా తప్పిపోయి.. 30 ఏళ్ల తర్వాత అందరూ గుర్తుకు వచ్చి సొంతూరు చేరుకున్నా ఇయానియేలు.. వివరాలు ఇలా ఉన్నాయి.. చర్చి పాస్టర్‌గా కొనసాగుతున్న ఆదాము దంపతులకు నలుగురు కుమారులు.. ఇద్దరు కూతుళ్ల వీరి నాలుగవ కుమారుడు ఇయానియేలు ట్యూషన్ మాస్టర్‌గా పట్టణంలో ఉన్నారు. తన 28 ఏటా మతి స్థిమితం లేక ఎక్కడికి వెళ్లిపోయ్యారో ఆచూకి తెలియరాలేదు.. ఇలా వెళ్లిన కుమారుని కోసం ఆరాటపడి వెతకని చోటు లేదు.. తోబుట్టువులు కూడా వెతికి చివరకు తనువులు చాలించారు.. వారు ఆరుగురి సంతానంలో ఓ ఆక్కమాత్రం తెలంగాణాలోని జడ్చర్ల పట్టణంలో ఉన్నట్లు తెలిసింది.. ఇమానేల్ 30 ఏళ్లుగా నేపాల్ లోని మానవీయ సేవా సంఘం వారు వైద్యుల పరిరక్షణలో పెట్టారు. మతిస్థిమితం నుండి 30 ఏళ్లకు బయట పడిన ఇమానియేలుకు కుటుంబం, సొంతూరు గుర్తుకు వచ్చి నేపాల్ లోనితానుంటున్న స్వచ్ఛంద సంస్థకు ఆయన వివరాలు వెల్లడించారు.. వారు ఎమ్మిగనూరులో ఉన్న వృద్ధాశ్రమం నడుపుతున్న సేవా సంస్థ వేదాస్ సంస్థకు సమాచారం అందించారు.. సంస్థ నిర్వాహకులు సునీల్‌కుమార్ ఇమానెల్ వివరాలు సేకరించి నేపాల్ సంస్థ వారికి తెలియబరిచారు.. వారు అక్కడ నుండి ఇమానేల్ ను ఎమ్మిగనూరుకు శనివారం తీసుకువచ్చి పట్టంలో ఆయన 28 ఏళ్లు నివాసం ఉన్న వీదుల్లోకి తీసుకెళ్లారు.. అయితే ఆయన అన్నల సంతతి ఇమానేలు గుర్తు పట్టలేదు .. కానీ అయన దగ్గర ట్యూషన్ నేర్చుకున్న వారు గుర్తు పట్టారు.. ఆయన అక్క తెలంగాణా రాష్ట్రంలో ఒక్కరు ఉన్నట్లు తెలుసుకుని సమాచారం అందించారు. ఆమె తమ్ముడి బందం కలయిక కోసం ఆదివారం రానున్నారు.. ఇక ఇమానేల్ ఎమ్మిగనూరు లోని వేదాస్ అనాద శ్రమంలో ప్రస్తుతం ఉంటున్నారని నిర్వాహకులు సునీల్ తెలిపారు.. తప్పిన తనతోటి వారు ముగ్గురు అన్నలు, ఓ అక్క అనే బందాలు అనంత లోకాలకు వెళ్లి దూరం అయ్యారని తెలుసుకున్న ఇమానేలు కంటతడి పెట్టుకున్నారు. ఇక సోదరి రాక కోసం కళ్లతో ఎదురు చూస్తున్నారు.. నేపాల్ బృందానికి రాకపోకల ఖర్చుల నేపద్యంలో 25 వేల రూపాయలు దాతలు అందించి అభినందించారు.

### వాల్మీకి గుహల అభివృద్ధి

# మాజీ మంత్రి బుగ్గన చలువే

- ◆ రూ.3కోట్లతో వాల్మీకి గుహల అభివృద్ధి
- ◆ నల్లమేకలపల్లె నుండి బోయవాండ్లపల్లె వరకు బుగ్గన చొరవతో రోడ్డు ఏర్పాటు
- ◆ వాల్మీకి సోదరులపై ఉన్న అభిమానమే వాల్మీకి గుహలకు ప్రాధాన్యత
- ◆ బుగ్గన అర్జున్ అమర్‌నాథ్‌రెడ్డి


మాట్లాడుతున్న బుగ్గన అర్జున్‌అమర్‌నాథ్‌రెడ్డి

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ః** మండల పరిధిలోని బోయవాండ్లపల్లె గ్రామ కొండల్లో సహజసిద్ధంగా ఏర్పడిన రామాయణ సృష్టికర్త వాల్మీకి మహర్షి కాలుమోపిన వాల్మీకి గుహల అభివృద్ధి మాజీ ఆర్థికశాఖమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి చలువేనని, వాల్మీకి సోదరులపై ఆయనకు ఉన్న అభిమానంతోనే నేడు వాల్మీకి గుహలకు రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు లభించిందని మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి తనయుడు బుగ్గన అర్జున్‌అమర్‌నాథ్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని బోయవాండ్లపల్లె గ్రామ శివారుల్లో ఉన్నటువంటి వాల్మీకి గుహలను బుగ్గన అర్జున్‌అమర్‌నాథ్‌రెడ్డి డోన్, ప్యాపిలి మండలాల వాల్మీకి సోదరులు, వైయస్‌ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా వాల్మీకి గుహాలను సందర్శించి, అక్కడి అభివృద్ధిని చూసి సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో బుగ్గన అర్జున్‌అమర్‌నాథ్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలోని బోయవాండ్లపల్లె గ్రామానికి సరైన రోడ్డు సౌకర్యం కూడా లేదని, బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ఆర్థికశాఖమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి డోన్ నియోజకవర్గాన్ని అభివృది వైపు పరుగులు పెట్టించారని, అందులో భాగంగానే మండల పరిధిలోని నల్లమేకలపల్లె నుండి బోయవాండ్లపల్లె గ్రామం వరకు విశాలమైన రోడ్డును దాదాపు రూ.4.30కోట్ల నిధులో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా రూ.3కోట్లతో సహజసిద్ధంగా ఏర్పడిన వాల్మీకి గుహాలను సైతం అభివృది చేయడం సంతోషించతగ్గ విషయమన్నారు. దీంతో డోన్ నియోజకవర్గం నుండే కాకుండా పక్క నియోజకవర్గాల నుండి, పక్క రాష్ట్రాల నుండి కూడా వాల్మీకి గుహాలను సందర్శించడానికి ప్రజలు తరలిరావడం జరుగుతుందని, దీనివలన వాల్మీకి గుహాలు అనతికాలంలో మంచి పర్యాటక కేంద్రంగా గుర్తింపు సాధించిందన్నారు. వాల్మీకి గుహల అభివృద్ధిలో భాగంగా మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. బోయవాండ్లపల్లె గ్రామ సమీపంలో వెలసిన వాల్మీకి గుహలకు మన రాష్ట్రం వ్యాప్తంగానే కాకుండా పక్క రాష్ట్రాల నుండి మంచి గుర్తింపు రావడం సంతోషితగ్గవిషయమన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు బుగ్గన గజేంద్రనాథ్‌రెడ్డి, వాల్మీకి కార్పోరేషన్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు పొగాకు రామచంద్ర, డోన్ ఎంపిపి రేగటి రాజశేఖర్‌రెడ్డి, బోయిన్‌చెరువుపల్లె శ్రీరాములు, దిలీప్‌చక్రవర్తి, సోమేష్‌యాదవ్, వైకాపా బీసీసెల్ జిల్లా అధ్యక్షులు పోస్టుప్రసాద్, టి.రామచంద్రుడు, బోరెడ్డి పుల్లారెడ్డి, మాజీ వ్యవసాయసలహ మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వరరెడ్డి, బోరెడ్డి రామచంద్రారెడ్డి, పోతుదొడ్డి కృష్ణమూర్తి, కమతం భాస్కర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, బూరుగల శ్యామ్‌రెడ్డి, డి.రంగాపురం జయరాంరెడ్డి, గండికోట చిన్నరామాంజి, ప్రేమ్‌సాగర్‌రెడ్డి, గుడిపాడు చిన్నపుల్లారెడ్డి, వెంకటరామిరెడ్డి, బోరెడ్డి కృష్ణారెడ్డి, బోరెడ్డి రఘు, పోతుదొడ్డి రంగనాయకులు, బోరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, పిక్కిలి పాండు, వెంగళాంపల్లె రంగస్వామి, బోరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రాచర్ల దివాకర్‌రెడ్డి, హుస్సేనాపురం మహేష్‌రెడ్డి, ఏనుగుమర్రి కరణం మదనమోహన్, వాల్మీకి సోదరులు పాల్గొన్నారు.

# హైందవ శంఖారావం విజయవంతం చెయ్యాలి



**నందవరం , మేజర్‌న్యూస్ :** 2025 జనవరి 5వ తేదిన విజయవాడ కేంద్రంగా జరిగే హైందవ శంకారావ సబను విజయవంతం చెయ్యాలని . విశ్వహిందూ పరిషత్ నాయకులు నరసింహా, సత్యనారాయణరెడ్డి, నాగేశప్పులు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రం నందవరంలో దత్తసాయి దేవాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ హిందూ దేవాలయాల్లో అపవిత్రత ప్రసాదం, దర్మాదాయ శాఖ పాలక మండళ్లు ముడుపులు, కానుకలు దుర్వినియోగం చేస్తున్న అంశాలపై వాటిని కాపాడుకునేందుకు నాంది పలికే భహిరంగ సభ ఇది అన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 12, 25, 26 ను అనుసరించి హిందూ విశ్వాసాలను ఆదుకునే యత్నంలో బాగస్వాములు కావాలన్నారు. ఆలయ భూములను అన్యాక్రాంతం కాకుండా బోర్డు ఏర్పాటుకు డిమాండ చెయ్యడం ప్రతి హిందువు బాద్యతగా తీసుకోవాలన్నారు. హిందూ దేవాలయాలను ప్రభుత్వాల నుండి విముక్తి కలిగించే చర్యల్లో ముందుండి పోరాడాలని పిలుపునిచ్చారు.

# న్యాయానికి దూరంగా ఉండకూడదు

## – రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి



సమావేశంలో మాట్లాడుతున్న రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి

**ఆదోని, మేజర్ న్యూస్ :** సమాజంలో పేదరికం కారణంగా ఏ ఒక్కరు న్యాయానికి దూరంగా ఉండకూడదని రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి పిజె సుధా పేర్కొన్నారు. రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు, శనివారం బసాపురం గ్రామంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి మాట్లాడుతూ, సత్వర న్యాయం పొందడం ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కు అన్నారు. మహిళలు, పిల్లలు ఎస్సీ, ఎస్టీలు ఏలాంటి ఆదాయ పరిమితి లేకుండా ఉచిత న్యాయ సహాయాన్ని పొందవచ్చన్నారు. ఈ సమావేశంలో రూరల్ సిఐ నల్లప్ప, సిఐ నాగేంద్ర, న్యాయవాదులు నవీన్ కుమార్ రెడ్డి, లోకేష్ కుమార్, శివకుమార్ స్వామి, జూనియర్ న్యాయవాదులు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# కర్నూలు నుంచి తిరుపతికి పాదయాత్ర



పాదయాత్రగా వెళ్తున్న దృశ్యం

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** కార్తీక మాసంలో కలియుగ దైవం వెంకటేశ్వరస్వామి కరుణ కటక్షాల కోసం13వసారి కర్నూలు నుంచి తిరుమల తిరుపతి దేవస్థానానికి పాదయాత్ర చేయడం జరుగుతుందని పాదయాత్ర కమిటీ సభ్యులు మాద న్న, శ్రీరాములు, రామ చంద్రారెడ్డి, అనిల్‌కుమార్, గురువయ్యస్వామి, రామక్రిష్ణుడు తెలిపారు. పాదయాత్రలో బయలుదేరి వెంకటేశ్వరస్వామి ఆశీస్సులు పొందడంతో కష్టాలు తొలగిపోయి సుఖాలు ప్రసాదించాలని, సమృద్ధిగా వర్షాలు పంటలతో ఆనందంగా జీవించాలని కోరారు. దాతల సహకారంతో పాదయాత్ర చేయడం జరుగుతుందన్నారు. ముడుమాల, పర్ల, ఉయ్యాలవాడ, నన్నూరు గ్రామాల నుంచి 600మంది భక్తులు పాదయాత్రగా బయలుదేరడం జరుగుతుందని తెలిపారు.

### జీవేశ్వర స్వామి ఆలయంలో

# కార్తీక మాసం విశిష్టతపై ధార్మిక ప్రవచన సప్తాహం

**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** కార్తీక మాస విశిష్టతపై ఓర్వకల్లు మండలం లో వెలసిన శ్రీ జివేశ్వర స్వామి దేవస్థానం, ఆళ్లగడ్డ పట్టణంలోని శ్రీ అమృత లింగేశ్వర స్వామి దేవస్థానంలలో ఈనెల 11వ తేదీ నుండి 17వ తేదీ వరకు ధార్మిక ప్రవచకులచే ధార్మిక ప్రవచన సప్తాహం ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానముల హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాకులు డాక్టర్ మల్లు వెంకట్ రెడ్డి శనివారం తెలిపారు. కరపత్రాలను బ్యానర్లను ఆవిష్కరించి అనంతరం వారు మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లాలోని కల్లూరు మండలం పర్ల ఎస్సీ కాలనీ, గూడూరు లోని శ్రీ చెన్నకేశవ స్వామి రామాలయం నందు మంగళ కైశిక ద్వాదశి వేడుకలు 15వ తేదీ ఓర్వకల్లు ఆళ్లగడ్డ నందు కార్తీకదీపం ఏర్పాటు చేసినట్లు తెలిపారు, కార్యక్రమాలు ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. ప్రముఖ ఋగ్వేద జ్యోతిష్య పండితులు విరివింటి పని శశాంక శర్మ, మండల ప్రముఖులు గోవిందరెడ్డి రాంభూపాల్ రెడ్డి లింగం వెంకట కృష్ణయ్య తోట కాంతారెడ్డి, ధర్మ ప్రచార మండలి సభ్యులు ఏ రమేష్ శెట్టి కొమ్ము చెరువు వీరాంజనేయ స్వామి దేవస్థానం కోశాధికారి చిత్రాల వీరయ్య, కురువల్ల స్వామి, శివదీక్ష, అయ్యప్ప స్వాములు, పలువురు ప్రముఖులు తదితరులు పాల్గొంటారని భక్తులందరూ పాల్గొనాలని తెలియజేశారు.

# నరసింహయాదవ్‌కు ఇవ్వడం పట్ల హర్షం

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ యాదవ్ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పదవి నరసింహయాదవ్‌కు ఇవ్వడం పట్ల టీడీపీ నేత వెంకటేష్‌యాదవ్ హర్షం ప్రకటించారు. ఈ సందర్భంగా మిద్దె వె oకటేష్‌యాదవ్ శనివారం యాదవ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహయాదవ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ నేత మిద్దె వెంకటేష్‌యాదవ్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పనిచేసిన నరసింహ యాదవ్‌కు రాష్ట్ర యాదవ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించి నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు యాదవుల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. చైర్మన్‌గా నియమితులైన నరసింహయాదవ్ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో పర్యటించి ఆర్థికంగా వెనుకబడిన యాదవుల అభివృద్ధికి కృషి చేయాలని కోరినట్లు మిద్దె వె oకటేష్ యాదవ్ తెలిపారు.

### రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మెన్‌గా

# మౌలానా ముస్తాక్ అహమ్మద్

## – నంద్యాలలో సంబరాలు



ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ముస్లింలు

**నంద్యాల, మేజర్‌న్యూస్‌బ్యూరో :** టీడీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహమ్మద్‌ను రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. శనివారం నంద్యాలలో ఆయన వర్గీయులు సంబరాలు జరుపుకున్నారు. నంద్యాల పట్టణం గాంధీ చౌక్‌లో ఆయన అభిమానులు బాణా సంచ కాల్చి సంబరాలు నిర్వహించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. టీడీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్ రషీద్, సీనియర్ మైనార్టీ నాయకులు ఖాజా మౌలానాలు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీ ఆదేశించిన ప్రతి కార్యక్రమాన్ని మౌలానా ముస్తాక్ అహమ్మద్ నిర్వహించారన్నారు. రాష్ట్రంలో మైనార్టీలపై వైసీపీ ప్రభుత్వం సాగించిన రాక్షస పాలనపై ఎన్నో పోరాటాలు చేశారన్నారు. మైనార్టీల మీద జరిగిన అనేక దాడులను ప్రశ్నిస్తూ ప్రజల్లోకి తీసుకెళ్ళారన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో టీడీపీని అధికారంలోకి తీసుకొని వచ్చేందుకు కృషి చేశారన్నారు. ఆయన సేవలను గుర్తించిన టీడీపీ జాతీయ అధ్యక్షులు మరియు కార్యదర్శి చంద్రబాబు నాయుడు నారా లోకేష్‌లతోపాటు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సముచిత స్థానాన్ని కల్పించారన్నారు. కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇస్మాయిల్, సత్తార్, అబ్దుల్ హమిద్, అబ్దుల్ రహమాన్, మాబాష, సద్దాం , తదితరులు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో మౌలానా ముస్తాక్ అహమ్మద్

# పర్యావరణహితంగా ముఖ్యమంత్రి ప్రెస్‌మీట్ ప్రాంగణం

**శ్రీశైలం, మేజర్‌న్యూస్:** ప్రకృతి పట్ల..పర్యావరణం పట్ల అధిక ప్రాధాన్యత ఇచ్చే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీశైలం పర్యటనలో ఒక విశేషం చోటు చేసుకుంది.శ్రీశైలం పాతాళగంగ ప్రవేశ ద్వారం పక్కన జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి పాత్రికేయుల సమావేశం నిమిత్తం ఏర్పాటు చేసిన ప్రాంగణం పర్యావరణహితానికి వేదిక అయింది.ఈ ప్రాంతంలో ఉన్న సీతాఫలం,నేరేడు,మేడి,గన్నేరు చెట్లను అలాగే ఉంచి ముఖ్యమంత్రి గారి కార్యక్రమం నిమిత్తం ప్రాంగణాన్ని ఏర్పాటు చేశారు.గత ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి ఆకాశంలో వెళ్తున్నా కూడా భూమిపై చెట్లను కొట్టి వేసే సంస్కృతి పాటించారు.కానీ నేటి సమావేశ ప్రాంతంలోనే ఈ చెట్లు ఉండడం ఆహ్లాదకర వాతావరణం ఉండడం విశేషం.ఈ విషయాన్ని గమనించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెట్లను తొలగించకుండా ప్రకృతి హితంగా సమావేశ ప్రాంగణాన్ని ఏర్పాటు చేయడానికి చొరవ చూపిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాను,జిల్లా యంత్రాంగాన్ని ప్రత్యేకంగా అభినందించారు.



# వైసీపీ సోషల్ మీడియా వారిని టార్గెట్ చేయడం సరికాదు

## – నంద్యాల జిల్లా వైసీపీ అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి



ఏఎస్పీకి వినతిపత్రం అందజేస్తున్న వైసీపీ నాయకులు

**నంద్యాలఅర్బన్, మేజర్‌న్యూస్:** వైసీపీ సోషల్ మీడియా వారిని పోలీసులు టార్గెట్ చేసి అక్రమ అరెస్టులు చేయడం సరైన పద్ధతి కాదని మాజీ ఎమ్మెల్యే, నంద్యాల జిల్లా వైసీపీ అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శనివారం వైసీపీ నాయకులు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు, ఎమ్మెల్సీలు నంద్యాల జిల్లా ఏఎస్పీ యుగంధర్‌బాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాటసాని రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ అక్రమ అరెస్టులను నిరసిస్తూ రాష్ట్ర వైసీపీ అధ్యక్షులు జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు అన్ని జిల్లా కేంద్రాల్లో ఎస్పీలకు వినతిపత్రాలు అందజేస్తున్నట్లు రాంభూపాల్‌రెడ్డి తెలిపారు. వైసీపీ సోషల్ మీడియా ప్రతినిధులను అక్రమంగా అరెస్టు చేయడం అన్యాయమని అన్నారు. పోలీసులు అధికార, అనధికార పార్టీలు అనే బేధం లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. కేవలం వైసీపీ వారిని అరెస్టు చేయడం కక్షపూరితంగా ఉందని అన్నారు. వ్యక్తిగత దూషణలు, ఆరోపణలు, కించపరిచే వ్యాఖ్యలు చేయడం ఎవరికి తగదని అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. కూటమి ప్రభుత్వం తమ వాగ్దానాలను దారి మళ్లించడానికి ఇలాంటి వాటికి తెరలేపుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా, మాజీ ఎమ్మెల్యేలు శిల్పా చక్రపాణిరెడ్డి, గంగుల బిజేంద్రారెడ్డి, నాయకులు సూర్యనారాయణరెడ్డి, శిల్పా భువనేశ్వర్‌రెడ్డి, రామలింగారెడ్డి, శివశంకర్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే సమాజ మార్పుకు నాంది

## – జాయింట్ కలెక్టర్ బి.నవ్య

## – ఘనంగా ఉర్దూ యూనివర్సిటీ వ్యవస్థాపక దినోత్సవం



**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** కర్నూలు నగరంలోని డాక్టర్ అబ్దుల్‌హక్ ఉర్దూ యూనివర్సిటీ 8వ వ్యవస్థాపక దినోత్సవం శనివారం ఘనంగా జరిగింది. యూనివర్సిటీ ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ బి.నవ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రంలో ఉర్దూ భాషా అభివృద్ధి కోసం కర్నూలులో ఉర్దూ యూనివర్సిటీని స్థాపించడం జరిగిందన్నారు. యూనివర్సిటీ అధికారులు విద్యార్థినిలకు ఒక భద్రత భావాన్ని కల్పిస్తుండటంతో వారిలో ఆత్మవిశ్వాసం మరింత పెరిగిందన్నారు. భాషా విద్యాభ్యాసనకు అడ్డంకి కాకూడదని భాషా ఉన్నత విద్యను అభ్యాసనకు సోపానం కావాలన్నారు. మన భారతదేశం భిన్నత్వంలో ఏకత్వంకు నిలలుస్తుందన్నారు. ఆగిపోయిన యూనివర్సిటీ నిర్మాణ పనులకు నిధులు విడుదల చేయాలని ఉన్నత విద్యశాఖకు ప్రతిపాదనలు పంపించామన్నారు. వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్‌ప్రొఫెసర్ లోకనాథ్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



అవార్డు అందుకుంటున్న కౌసల్యాదేవి

### శ్రీమతి కౌసల్యాదేవికి

# ఉర్దూ రతన్ అవార్డు

**బనగానపల్లె, మేజర్‌న్యూస్ :** బనగానపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉర్దూ అధ్యాపకురాలిగా పని చేస్తున్న శ్రీమతి కౌసల్యాదేవికి ఉత్తమ అధ్యాపక ఉర్దూ రతన్ అవార్డును ప్రదానం చేయడం జరిగింది. కార్వానే ఉర్దూ నంద్యాల సంస్థ వారు ఉర్దూ సాహిత్యంలో నిష్ణాతులైన వారిని ఉర్దూ రతన్ అవార్డు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లలిత అభినందనలు తెలిపారు.

సూర్య

ఆదివారం | 10 నవంబరు 2024

# కార్యకర్తలందరూ సభ్యత్వం తీసుకోవాలి



సభ్యత్వ నమోదు చేస్తున్న టిడిపి నాయకులు

**చాగలమర్రి, మేజర్ న్యూస్:** ప్రతి కార్యకర్త సభ్యత్వం తీసుకోవాలని టీడీపీ రాష్ట్ర మైనార్టీసెల్ ఉపాధ్యక్షుడు అన్సర్ బాష తెలిపారు. శనివారం మల్లెంవీధిలో టీడీపీ ఇన్చార్జి మల్లెం మురళికృష్ణ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అన్సర్బాషా మాట్లాడుతూ టీడీపీ సభ్యత్వం నమోదుకు రాష్ట్రంలో విశేష స్పందన లభిస్తోందని అన్నారు. సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు జెట్టి నాగరాజు,మల్లెం లక్ష్మినారాయణ,నరసింహులు, శంకర్,విష్ణునారాయణ, సుబ్రమాణ్యం,శ్రీనివాసులు,మల్లెం రమేష్, గఫార్,అజీం,రమేష్, మధు, ఓ.శ్రీహరి,బషీర్, నరసింహుడు,రాజీవ్కుమార్ పాల్గొన్నారు.

## కప్పట్రాళ్ల వెంకటప్ప నాయుడు కులంపై జిల్లాలో చర్చ..?



కప్పట్రాళ్ల దంపతులకు పసుపు కండువా కప్పుతున్న చంద్రబాబు

**ఆలూరు,మేజర్ న్యూస్:** కర్నూలు జిల్లా దేవనకొండ మండలం కప్పట్రాళ్ల గ్రామం అంటేనే గత నెల రోజులుగా యురేనియం తవ్వకాలపై రోజు పత్రికలలో పలు దినపత్రికలలో పతాక శీర్సికన వెలుగుతుంది. అయితే గత 15 ఏళ్ల క్రిత ం కప్పట్రాళ్ల గ్రామం అంటేనే గుర్తుకు వచ్చే పేరు వెంకటప్ప నాయుడు. జిల్లాలో ఫ్యాక్షనిష్టుగా కె.ఈ మాదన్న అనుచ రుడిగా గుర్తింపు ఉన్న వెంకటప్ప నాయుడు పత్తికొండ సమితి ఎన్నికల్లో ఇండిపెండెంట్గా పోటీ చేసి అత్యధిక మెజారిటితో విజయం సాదించారు.తదుపరి ఎంఎల్ఏ ఎన్నికల్లో కూడా ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలో నిలిచి 16 వేల ఓట్లు సంపాదించారు.నాడు ఎంఎల్ఏ ఎన్నికల్లో పంచాయతి సమితి ఎన్నికల్లో ఆయన ఇచ్చిన అపిడ విట్లో ఆయన కులం ఏది అనేది స్పష్టంగా తెలిపి ఉంటారు.అంతేగాక గత 2014 టిడిపి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వాల్మికి కార్పోరేషన్ డైరెక్టర్గా నియమించారు. నాడులేని కులభేదం నేడు ఎందుకు వచ్చింది అంటే ప్రస్తుతం సోషల్ మీడియకు అంతులేకుండా పోయింది. ఒక చానల్ ఇంటర్యూలో కప్పట్రాళ్ల బొజ్జమ్మ తమ భర్త ఎకిలినాయుడు తెగకు చెందిన వారమని వాల్మికులలో దొరల తెగకు చెందిన కులమని వారు నొక్కివక్కానించారు.అయితే దానిని పట్టుకొని వాల్మికులకు చెందిన వారం కాదని సోషల్ మీడియాలో చాటారు.జిల్లాలో వాల్మికులలో దొరలు తెగకు చెందిన కోసిగి బోయలు,మాధవరం రెడ్లు,పందికోన పాలేగాళ్లు ఇలా వాల్మికులు తమ ప్రభావం ఎక్కువ ఉన్న చోట దొరలుగా చెలామని అయ్యారు. ఇది ఇలా ఉండగా ఎన్నికల ముందు వ్యక్తిగత కారణాలతో వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరిన కప్పట్రాళ్ల బొజ్జమ్మ దంపతులు తెలుగుదే శం పార్టీ అభ్యర్థి గెలుపుకోసం విశేషంగా కృషి చేశారు.అయితే టిడిపి అభ్యర్థి దురదృష్టావాత్తు ఓటమి చెందారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కప్పట్రాళ్ల కృషిని గుర్తించి వారికి వాల్మికి కార్పోరేషన్ చైర్మన్గా కేబినెట్ హోదా కల్పించారు.ఇది జీర్ణించుకోలేని కొందరు ప్రతిపక్ష నాయకులు, సొంతపార్టీ అసమ్మతి నాయకులు వారు వాల్మికులు కాదని సోషల్ మీడియాలో గొంతులేపారు.అయితే తమకు కులవర్గానికి సంభందించిన నామినేటెడ్ పదువులు వద్దని ఇతర రంగాల్లో ఇవ్వాలని చంద్రబాబుకు విన్నవించినా ముఖ్యమంత్రి చంద్రబాబు వారికి వాల్మికి కార్పోరేషన్ చైర్మన్ పదవిని కట్టబెట్టారు.కప్పట్రాళ్ల బొజ్జమ్మ వాల్మికులు కాదని వెంకటప్ప నాయుడు కులంపైనే ప్రశ్నలు వేయడంతో జిల్లా ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలు కూడా ఒకింత ఆశ్చర్యానికి గురి అయ్యారు. కర్నూలు జిల్లాలో అగ్ర వర్ణాలకు ఎదురొడ్డి నిలిచిన ఏకైక బిసి నాయకుడు కప్పట్రాల్ల వెంకటప్ప నాయుడు అని అటువంటి నాయకుడి మరనాంతరం కులంపై చర్చ జరగడం వాల్మికులకే మచ్చ అని ఒకప్పుడు జిల్లాలో ఉన్న బోయలంతా మా నాయకుడు వెంకటప్ప నాయుడు అని కాలర్ ఎగిరేసే వారని ఇప్పుడు అదే నాయకుడి సంతానంపై నిందలు వేయడం ప్రతిపక్షాలకు తగదని ప్రస్తుతం జిల్లాలో ఉన్న వాల్మికి నాయకులు, ఎంఎల్ఏలు అందరూ అంతో ఇంతో వెంకటప్ప నాయుడు పేరు చెప్పుకొని ప్రచారాలు చేసిన సంగతి మరిచారా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా కప్పట్రాళ్ల కులంపై అపోహలు వీడాలని వాల్మికి కుల భాంధవులు కోరుతున్నారు.జిల్లాలో వాల్మికులలో ఉన్న మహిళా నాయకురాలలో కప్పట్రాళ్ల బొజ్జమ్మ ఒకరు అని మాజీ జడ్పిటిసిగా ఆమె సేవలందించారని అలాగే టిడిపి రాష్ట్ర మహిళా కార్యదర్శిగా సేవలందించారని ప్రజలు గుర్తు చే శారు. ఇప్పటికైనా మహిళా నాయకురాలిపై నిందలు వేయడం మానాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

**– ఎన్నికల అధికారి, సబ్ కలెక్టర్**



పోలింగ్ కేంద్రాన్ని ఆకస్మీకంగా తనిఖీ చేస్తున్న సబ్ కలెక్టర్

**ఆదోని, మేజర్ న్యూస్ :** ఆదోని నియోజకవర్గంలోని ప్రజలు ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆదోని 146 ఎన్నికల అధికారి, సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పేర్కొన్నారు. శనివారం ఆదోని నియోజకవర్గంలోని ఆర్ట్స్ కళాశాలలోని పోలింగ్ కేంద్రం 133, 134, 135, 136, సాయి కళాశాలలోని 233 నుండి 241వరకు, ఎస్సీ హాస్టల్లోని 251 నుండి 254వరకు పోలింగ్ కేంద్రాలను, మదిరె గ్రామంలో 23నుండి 27 పోలింగ్ కేంద్రాల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని ఆకస్మీకంగా సబ్ కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, స్పెషల్ సమ్మరీ రివిజన్ 2025లోభాగంగా నవంబర్ 9,10వ తేదిల్లో ప్రత్యేక ఓటు నమోదు కార్యక్రమం ప్రతి ఒక్క పోలింగ్ కేంద్రాల్లో బిఎల్ఓల ఆధ్వర్యలలో జనవరి 1నుండి 18సంవత్సరాలు వచ్చిన ప్రతి ఒక్కరూ నమోదుగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

# ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి శైలజ

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఆళ్లగడ్డ సీనియర్ సివిల్ జడ్జి ఎస్. శైలజ అన్నారు. పట్టణంలోని ఎంపీడీవో ఆఫీస్ లో శనివారం రోజున ఏర్పాటు చేసిన న్యాయ సేవ దినోత్సవం సందర్భంగా ఆళ్లగడ్డ కోర్టు సీనియర్ సివిల్ జడ్జి శైలజ పాల్గొని మాట్లాడుతూ న్యాయ సేవల చట్టం 1987 అక్టోబర్ 11న రూపొందించబడి నవంబర్ 11న అమల్లోకి వచ్చిందని అందువలన న్యాయ సేవల దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. న్యాయ సేవల దినోత్సవం ను 1995 సంవత్సరం నుంచి నేటి వరకు న్యాయ సేవలు యొక్క ముఖ్య ఉద్దేశము గురించి మరియు నాల్సా ద్వారా పొందే ఉచిత న్యాయ సహాయము మరియు సామరస్యం ద్వారా కేసులను పరిష్కరించడం వంటి కార్యకలాపాలను చేపట్టిందన్నారు. ప్రతి ఒక్కరు క్రిమినల్ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అప్పుడే ఎటువంటి తప్పులు చేయకుండా ప్రజల్లో మార్పు వస్తుందని తెలిపారు. న్యాయ సేవల యొక్క వివిధ నిబంధనల గురించి మరియు లిటిగేట్ పబ్లిక్ ల యొక్క హక్కుల గురించి ప్రజలకు తెలియజేయడం, న్యాయ సహాయ శిబిరాలను న్యాయ సహాయ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారన్నారు.పట్ట ణ సీఐ చిరంజీవి, ఎంపీడీవో మహబూబ్ ఖాన్, పోలీస్ మరియు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడలను ప్రారంభించిన ప్రిన్సిపాల్ బలరాం



క్రీడలను ప్రారంభిస్తున్న గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ బలరాం

**సి.బెలగల్ స్పోర్ట్స్ న్యూస్ :** మండలంలో డా,, బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల (బాలుర) ఆవరణంలో 68వ రాష్ట్ర స్థాయి సెపక్ తక్రా క్రీడాలను ప్రిన్సిపాల్ బలరాం ఆధ్వర్యములో పిడి.రాఘవేంద్ర అధ్యక్షతన ఘనంగా ప్రారంభించారు. ముఖ్యధిదులుగా స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సెక్రటరీ గిడ్డయ్య నద్యాల ఎస్.జి.ఎఫ్ సెక్రటరీ శ్రీనాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ బలరాం మాట్లాడుతూ 68వ రాష్ట్ర స్థాయి అండర్ 14,17 సేపక్ తక్ర క్రిడాలకు బెలగల్ మండలం వేదికైనందుకు చాలా సంతోషంగా ఉంది, క్రీడాలో పాల్గొన్న బాల బాలికలు పోటీలో మంచి ప్రతిభ కనబరిచి విజయ గర్వంతో వెళ్ళాలన్నారు.ఈ క్రీడలో రాష్ట్రం నలుమూల నుండి పదకొండు జిల్లాల బాల బాలికలు పాల్గొన్నారు. శనివారం జరిగిన క్రీడలో గెలుపొందిన అనంతపురం వెస్ట్ గోదావరి, కృష్ణ, ఈస్ట్ గోదావరి జట్లు సెమీ ఫైనల్లో తలపడనున్నాయి. పిఈటీ.ప్రభాకర్, పిడీ. సత్యకు మార,కుమార్, శ్రీనివాసులు, ఎస్.జి.ఎఫ్.జాయింట్ సెక్రటరీ పరమేష్, సుంకర, గురుకుల పాఠశాల విద్యాకమిటి చైర్మన్ రామ్మోహన్, ఉన్నతి పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గోవింద్,మండల టిడిపి నాయకులు చంద్ర శేఖర్, ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# నామినేటెడ్ పదవుల్లో ఐదుగురికి చోటు

(మొదటి పేజీ తరువాయి)

మాజీ కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లుకే తిరిగి పదవి దక్కింది. గతంలో 2014లో టీడీపీ ప్రభుత్వంలో కుడా చైర్మన్గా సోమిశెట్టి వెంకటేశ్వర్లు పదవి నిర్వర్తించారు. 2019లో వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆయనను జిల్లా టీడీపీ అధ్యక్షునిగా బాధ్యతలు నిర్వర్తించారు. అయితే 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సోమిశెట్టి వెంకటేశ్వర్లుకు నామినేటెడ్ పదవి దక్కుతుందని ప్రచారం జరిగింది. అనుకున్నట్లే ప్రభుత్వం ఆయనను కుడా చైర్మన్గా నియమించింది. అలాగే కురబ/కురుమ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ చైర్మన్గా ఆదోని ప్రాంతానికి చెందిన టీడీపీ నాయకుడు దేవేంద్రప్పకు పదవి లభించింది. అలాగే ఏపీ వాల్మీకి మరియు బోయ కార్పొరేషన్ చైర్మన్గా ఆలూరు నియోజకవర్గానికి చెందిన టీడీపీ నాయకురాలు కప్పట్రాళ్ళ సుశీలమ్మ(బొజ్జమ్మ)కు స్థానం దక్కింది. ఆమె 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఆలూరు నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా ఎమ్మెల్యే టికెట్ ఆశించిన ఫలితం దక్కలేదు. నియోజకవర్గంలో మంచి పట్టు ఉన్న బొజ్జమ్మ మాజీ జడ్పీటీసీ, ఫ్యాక్షన్ కప్పట్రాళ్ల వెంకటప్పనాయుడు కుమార్తె. రెండవ విడతలో ఆమెకు టీడీపీ ప్రభుత్వం వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ని ఇచ్చింది. అలాగే ఆదోనికి చెందిన బీజేపీ నాయకురాలు అడ్వకేట్ సావిత్రికి ఏపీ రజక వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ సొసైటీ చైర్మన్గా రాష్ట ప్రభుత్వం చోటు కల్పించింది. కూటమిలో భారతీయ జనతా పార్టీ భాగస్వామ్యంలో భాగంగా పదవి లభించింది. నంద్యాల జిల్లాకు చెందిన ముస్తాక్అహమ్మద్ ఏపీ స్టేట్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్గా చోటు లభించింది. ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాలకు చెందిన నలుగురు టీడీపీ, ఒకరు బీజేపీ నాయకులకు నామినేటెడ్ పదవులు లభించడంతో టీడీపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

**తిక్కారెడ్డి, విష్ణువర్ధన్రెడ్డిలకు మొండిచేయి:** కర్నూలు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు ఎదురూరు విష్ణువర్ధన్రెడ్డిలకు నామినేటెడ్ పదవుల్లో రెండవ విడతలోనూ పార్టీ అధిష్టానం మొండిచేయి చూపింది. కుడా చైర్మన్గా ఇద్దరు నేతలు ఆశావాహులుగా ప్రయత్నం చేసినా అధిష్టానం సీనియర్ నాయకుడు సోమిశెట్టి వైపే మొగ్గచూపింది. మంత్రాలయం నియోజకవర్గ అసెంబ్లీ టికెట్ను ఆశించి ఆ స్థానాన్ని బీసీలకు కేటాయించిన నేపథ్యంలో తిక్కారెడ్డిని టీడీపీ రాష్ట్ర నాయకత్వం జిల్లా అధ్యక్షునిగా నియమించింది. ఆ స్థానాన్ని బీసీ నాయకుడు రాఘవేంద్రరెడ్డికి కేటాయించారు. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పాలకుర్తి తిక్కారెడ్డికి నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత లభిస్తుందని పార్టీ అధినాయకత్వం భరోసా ఇచ్చినట్లు తెలిసింది. అయితే నామినేటెడ్ పదవుల భర్తీలో తిక్కారెడ్డికి చోటు దక్కకపోవడంతో ఆయన తీవ్ర నిరాశలో ఉన్నట్లు సమాచారం. అలాగే మరో సీనియర్ నేత ఎదురూరు విష్ణువర్ధన్రెడ్డికి సైతం నామినేటెడ్ పదవుల భర్తీలో అధిష్టానం మొండి చేయి చూపింది. కోడుమూరు నియోజకవర్గంలో టీడీపీ బాధ్యతలు తీసుకొని ఆ స్థానం నుంచి టీడీపీ అభ్యర్థిని గెలిపించడంలో కీలకపాత్ర పోషించారు. అయితే నామినేటెడ్ పదవుల్లో కుడా చైర్మన్ పదవి కోసం ప్రయత్నాలు చేసినా ఆయనకు పార్టీ నాయకత్వం పట్టించుకోకపోవడంతో విష్ణువర్ధన్రెడ్డి సైతం నిరుత్సాహంలోకి వెళ్లిపోయారు. అలాగే జిల్లాకు చెందిన టీడీపీ సీనియర్ నాయకులు వై.నాగేశ్వరరావుయాదవ్తో పాటు పలువురు సీనియర్నాయకులకు సైతం పదవులు దక్కకపోవడంతో తీవ్ర నిరాశ చెందారు. జనసేనకు నామినేటెడ్ పదవుల్లో చోటు దక్కకపోవడంతో జనసైనికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# కార్యకర్తల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ధ్యేయం

**నంద్యాల కల్చరల్, మేజర్న్యూస్ :** నంద్యాల నియోజకవర్గం గోస్పాడు మండలంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొని ప్రారంభించారు. ఈసందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ కార్యకర్తల సంక్షేమం చంద్రబాబు ధ్యేయమని జీవిత బీమాతో కూడిన సభ్యత్వానికి శ్రీకారం చుట్టారన్నారు. ఈసభ్యత్వంపై రూ.5లక్షల వరకు బీమా సదుపాయం కల్పిస్తున్నారని తెలిపారు. ప్రమాదవశాత్తు ఎవరైనా మృతి చెందితే ఆ కుటుంబానికి రూ.5లక్షల ఇన్సూరెన్స్తో పాటు మట్టి ఖర్చుల కోసం రూ.10వేలు ఇస్తున్నట్లు తెలిపారు. సభ్యత్వ నమోదు ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించి కుటుంబ సభ్యులకు, బంధువులకు సభ్యత్వం చేయించాలన్నారు. వైసీపీ ఐదేళ్ళ పాలనలో చేయని అభివృద్ధిని టీడీపీ 5నెలల్లోనే చేసిందన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.




టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎన్ఎండి ఫిరోజ్

సూర్య



# ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం సద్వినియోగం చేసుకోండి



ఓటర్ నమోదు కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంఆర్ఐ

**చాగలమర్రి, మేజర్ న్యూస్:** ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అబ్దుల్ సత్తార్ కోరారు. చాగలమర్రి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలోని ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 52 పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక ఓటర్ నమోదు కేంద్రాలను ఏర్పాటు చేసామన్నారు. జనవరి 1వ తేదీ 2025 నాటికి 18 సంవత్సరాలు నిండే యువత,కొత్త ఓటర్‌గా నమోదు చేసుకునేందుకు,మార్పులు సవరణకు,వెలువడిన ఓటరు జాబితాలో అభ్యంతరాల తెలిపేందుకు కోసం బూత్ లెవల్ ఆఫీసర్లు తమ బూత్ కార్యాలయాల్లో అందుబాటులో ఉంటారన్నారు. ఈ నెల 10వ తేదిన కూడా ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. నూతన ఓటరు గా నమోదుకు ఫామ్ -6,అక్టోబర్ 29 న విడుదల చేసిన ఓటర్ ముసాయిదాలో అభ్యంతరాల కోసం ఫారం - 7, సవరణలకు ఫారం - 8 దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నవంబర్ 28వ తేదీ వరకు దరఖాస్తూ చేసుకునేందుకు అవకాశం కల్పించామన్నారు. ప్రజలు. కార్యక్రమంలో విఆర్ఓలు ఇమాం భాష,వెంకటరామిరెడ్డి, సాయి,బిఎల్ఓలు ప్రసన్న,పర్వీన్,ధరణి, మనోజ్,నరేష్‌రెడ్డి,భాష లు పాల్గొన్నారు.

# అలగనూరు రిజర్వాయర్ కట్ట నిర్మాణానికి తక్షణమే నిధులు కేటాయించాలి

**రైతులకు సాగునీరు త్రాగునీరు అందించాలి**



రైతులు సంతకాలు చేస్తున్న దృశ్యం

**గడివేముల మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రైతులతో సంతకాల సేకరణ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామాంజనేయులు,సిపిఐ జిల్లా సమితి కార్యదర్శి ఎన్.రంగ నాయుడు, ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి.సోమన్న పై నాయకులు మాట్లాడుతూ నంద్యాల జిల్లా గడివేముల మండలం కొర్రపోలూరు గ్రామంలో ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో అలగనూరు రిజర్వాయర్ కట్ట నిర్మాణానికి నిధులు కేటాయించి సత్వరమే పనులు పూర్తిచేసి రైతులకు సాగు తాగునీరు అందించాలని శనివారం నాడు జీపు ప్రచార జాత గడివేముల మండలంలోని కొర్రపోలూరు గ్రామంలో ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, జిల్లా సమితి కార్యదర్శి రంగనాయకులు, ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి సోమన్న, సహాయ కార్యదర్శి ప్రసాద్ సుబ్బారెడ్డి పిక్కిలి వెంకటేశ్వర్లుపాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్గనూరు రిజర్వాయర్ కట్ట తెగిపోయి నాలుగు సంవత్సరాల అయిందని గత ప్రభుత్వ నిర్లక్ష్మాన్ని 500 మీటర్లు ఉండే కట్ట ఈరోజు 750 మీటర్లకు నిర్మాణం పని పెరిగిందని గత ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేయడంతో రైతులు నష్టపోవడం జరిగిందన్నారు అందువలన ఎన్డీఏ ప్రభుత్వం తక్షణమే నిధులను కేటాయించి కట్ట పూర్తి చేసి రైతులకు అందించాలన్నారు గత నెలలో జిల్లా కలెక్టర్ రాజకుమార్ తెగిన కట్టను పరిశీలించి 34 కోట్లు నిధులు అవసరమవుతాయని ప్రతిపాదన తయారుచేసి రాష్ట్ర ప్రభుత్వాన్ని పంపారని అయితే ప్రభుత్వం అసెంబ్లీ క్యాబినెట్లో ఆమోదం తెలిపి బడ్జెట్లో నిధులను కేటాయించి రిజర్వాయర్ పనులను పూర్తి చేయాలని కోరారు . ఈ ప్రభుత్వం రైతుల గురించి ఆలోచిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారని ముందుగా రైతుల దగ్గరికి వెళ్లి గ్రామ గ్రామాన జీపుప్రచార జాత కార్యక్రమాన్ని నిర్వహించి రైతులతో సంతకాలుసేకరించి సిపిఐ ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర పార్టీతో కలిసి ముఖ్యమంత్రికి ఈ విన్నపాలను ఇవ్వడం జరుగుతుందని రైతులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని సంతకాల సేకరణ జీపు ప్రచార జాతకం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారి పిలుపునిచ్చారు. ఈ ప్రచార జాత గడివేముల మండలంలోని కొర్రపోలూరు గ్రామంలో ఉదయం 10 గంటలకు ప్రారంభమై గడివేముల, ఆర్లగడ్డ, బిల్కల గూడూరు,బూజునూరు,పెసర వాయి, గడిగరేవుల, గ్రంధివేముల తదితర గ్రామాలు ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు అబ్రహం భాష మా భాష రసూల్ ఇబ్రహీం సోఫీ సాహెబ్ తిరుపాలు తాతలు పాల్గొన్నారు.

# రావూస్ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ అకౌంటింగ్ దినోత్సవం

**దేశ ఆర్థిక వాణిజ్య వ్యాపార ప్రగతి అకౌంటింగ్ తోనే సాధ్యం**




**ఎమ్మిగనూరుటౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని రావూస్ డిగ్రీ కళాశాలలో అకౌంటింగ్ పితామహుడు లూకాపాయోసిలి అకౌంటింగ్ విధానానికి చేసిన అమోఘమైన సేవను గుర్తిస్తూ అంతర్జాతీయ అకౌంటింగ్ దినోత్సవాన్ని సీఈఓ తిరుమలరెడ్డి అధ్యక్షతన వాణిజ్య శాస్త్ర విభాగపు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా వాణిజ్య శాస్త్రానికి విశేషంగా కృషి చేసిన లూకాపాయోసిలి చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపల్ ఇర్ఫాన్, వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు విజయ్ కుమార్,వీరేష్ లతో పాటు తదితర సీనియర్ అధ్యాపకులు నివాళులర్పించారు. భారతదేశ వాణిజ్య వ్యాపార దిగ్గజం రతన్ టాటాకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. కళాశాల సీఈఓ తిరుమలరెడ్డి మాట్లాడుతూ లూకా పాయోసిలి అకౌంటింగ్ విధానంలో జంట పద్దు విధానాన్ని ప్రవేశపెట్టి అకౌంటింగ్ సబ్జెక్టు రూపకల్పనకు శ్రీకారం చుట్టారని ఈ మహనీయుని ఆశయాలు ప్రతి కామర్స్ విద్యార్థికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. నేటి ప్రపంచీకరణ నేపథ్యంలో ప్రపంచంలోని దేశాల వాణిజ్య వ్యాపారాలు ఇ కామర్స్ విధానంలోను, డిజిటల్ చెల్లింపులద్వారా జరుగుతున్నాయి, ఆధునిక టెక్నాలజి కాలంలో వాణిజ్యశాస్త్ర అవసరత మన నిత్యజీవితంలో కుటుంబ అవసరాలతో ప్రారంభమై పెద్ద పెద్ద పరిశ్రమలదాకా ఈ అకౌంటింగ్ ప్రాధాన్యత సంతరించుకున్నదని తెలిపారు. మన భారతదేశంలో జీఎస్టి రాకతో యువతకు వివిధ అకౌంటింగ్ రంగాలలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలియజేసారు. కళాశాల సిబ్బంది విజయ్ కుమార్, వీరేష్, వెంకటేశ్వర్లు, గోరంట్ల, నూర్ భాషా,పాల్ రాజు, విజయరాజ్, నందిని, అన్నపూర్ణ, రాజేశ్వరి,శృతి ప్రియా, సంపత్, ధనుంజయ, గోవిందు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# విహార యాత్రల వల్ల విద్యార్థులకు విజ్ఞానంతో పాటు వినోదం

**ఎల్ కె ఆర్ గ్లోబల్ స్కూల్ డైరెక్టర్ జె.కళ్యాణ్ కుమార్ రెడ్డి**



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** పాఠశాల విద్యార్థులకు విహారయాత్రలు విజ్ఞానంతో పాటు వినోదాన్ని అందిస్తాయని ఎల్ కె ఆర్ గ్లోబల్ స్కూల్ డైరెక్టర్ జె.కళ్యాణ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం ఐదు మరియు ఆరవ తరగతి చదువుతున్న విద్యార్థులు విద్యా పర్యటనలో భాగంగా ఓర్వకల్ లోని రాక్ గార్డెన్స్, ఎయిర్ పోర్ట్ మరియు కాల్వబుగ్గ దేవస్థానం ను సందర్శించారు. కరికులంలో భాగంగా ఏర్పాటు చేసినటువంటి ఈ విద్యా పర్యటనలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని వివిధ రకాలైనటువంటి పురాతన రాళ్లను, కొండలను, దేవాలయాలను మరియు విమానాశ్రయంను సందర్శించి వాటి యొక్క చరిత్రను గురించి తెలుసుకున్నారు.

# వ్యాసరచన పోటీలలోఎల్ కెఆర్ విద్యార్థికి ప్రథమ స్థానం

**రూ.5వేలనగదు పురస్కారం అందించిన జిల్లా పోలీస్ కార్యాలయం**



జాతీయ విద్యా దినోత్సవ వ్యాసరచన పోటీలలో పాల్గొన్న విద్యార్థులు.

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా అక్టోబర్ 28వ తేది పట్టణంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించినటువంటి రోల్ ఆఫ్ యూత్ ఇన్ సైబర్ క్రైమ్ వ్యాసరచన పోటీలలో ఎల్‌కె ఆర్ గ్లోబల్ స్కూల్లో 9వ తరగతి చదువుతున్న సాత్విక్ అనే విద్యార్థి ప్రథమ స్థానంలో నిలిచి 5000 రూపా యల నగదు పురస్కారం అందుకున్నాడు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ కోటి నాగేశ్వరరావు, వైస్ ప్రిన్సిపల్ నిర్మలాదేవి, ఏవో రమణ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు.

# ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని పరిశీలించిన తహశీల్దార్



వివరాలు తెలుసుకుంటున్న తహశీల్దార్

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** మండలంలోని 77 పోలింగ్ స్టేషన్లో పరిధిలో శనివారం ప్రత్యేక ఓటర్లు నమోదు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ తహసిల్దార్ జ్యోతి రత్నకుమారి పి చింతకుంట్ల, దేవరాయపురం, జి జంబులదిన్నె , గుబగుండం, ఎస్ లింగం దిన్నె పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. బిఎల్ఓ లు దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి ఓటు నమోదు చేయాలని చనిపోయిన ఓటర్ల వివరాలను పరిశీలించి వారి ఓట్లను తొలగించాలని ఆదేశించారు . సూపర్వైజర్లు వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలను తనిఖీ చెయ్యాలని బిఎల్ఓ లకు సూచించారు. నియోజకవర్గంలో 298 పోలింగ్ స్టేషన్లో ఉండగా ఫారం 6 కు సంబంధించి 85, ఫారం 7 కు సంబంధించి 28, ఫారం 8 కి సంబంధించి 41 మొత్తం 154 దరఖాస్తులు వచ్చాయని అధికారులు తెలిపారు.

# వినియోగదారులకు చుక్కలు చూపిస్తున్న జియో నెట్వర్క్..!

**పాములపాడు మేజర్ న్యూస్ :** పాములపాడు మండల కేంద్రంలో కొద్ది రోజుల్లో నుండి జియో నెట్వర్క్ వినియోగదారులకు చుక్కలు చూపిస్తుంది. కొద్దిసేపు కరెంటు లేకపోయినా సిగ్నల్ లేకపోవడంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దేశంలోనే అత్యధిక కస్టమర్లు ఉన్న నెట్వర్క్ అని ప్రచారం చేసుకుంటున్న జియో నెట్వర్క్ పాములపాడు మండల కేంద్రంలో సరిగ్గా సిగ్నల్స్ రాక సమస్యలు ఎక్కువ అయ్యాయని వినియోగదారులు వాపోతున్నారు. సంబంధిత సిబ్బంది సమస్యను త్వరగా పరిష్కరించాలని వినియోగదారులు కోరుతున్నారు.

# యాగంటి క్షేత్రానికి స్ట్రీట్ లైట్ల విరాళం



స్ట్రీట్ లైట్లను అందజేస్తున్న దృశ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్:** యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి దేవస్థానానికి యనకండ్ల నందు గల మై హోమ్ సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం రూ.2,40,000వేల విలువ గల 40 ఎల్.ఈ.డి స్ట్రీట్ లైట్లను విరాళంగా అందజేయడం జరిగింది. దాతలను ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈ.ఒ చంద్రుడు, బండి మౌళీశ్వర రెడ్డి, సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం పాల్గొన్నారు.

# నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ



దుప్పట్లు అందిస్తున్న యూత్ సభ్యులు

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరు శ్రీ మార్కెండయ్య స్వామి యూత్ ఆధ్వర్యంలో పట్టణంలోని రోడ్డుపై ఉన్న నిరాశ్రయులకు, వృద్ధులకు, పేదలకు దుప్పట్లు యూత్ సభ్యులు అందించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూశ్రీమార్కెండయ్య యూత్ ఆధ్వర్యంలో పలు సేవ కార్యక్రమాలుకొనసాగిస్తున్నామని, ఇందులో భాగంగా చలికాలం ప్రారంభం అవుతున్న సందర్భంగా పేదలకు, వృద్ధులకు దుప్పట్లు అందిస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మార్కండేయ యూత్ ఆధ్వర్యంలో మరెన్నో చూస్తూనే ఉంటామని తెలిపారు.

# శ్రీశైలం ప్రాజెక్టులో భారీ కొండచిలువ

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైలం ప్రాజెక్టు కాలనీలోని 132కె.వి సబ్ స్టేషన్ లో భారీ కొండచిలువ కలకలం రేపింది. అర్ధరాత్రి 12 గంటలకు సమయంలో సబ్ స్టేషన్ వద్ద కొండచిలువ తిరగడానికి గమనించిన సిబ్బంది భయాందోళనకు గురయ్యారు. అటవీ శాఖకు సమాచారం అందించడంతో సబ్ డిఎఫ్ఓ మహమ్మద్ అబ్దుల్ రావుఫ్, సిబ్బంది అక్కడికి చేరుకున్నారు. స్నేక్ రెస్క్యూవర్ కాళీచరణ్ చాకచక్యంగా వ్యవహరించి ఆ 14 అడుగుల కొండచిలువను పట్టుకున్నారు.


TGV SRAAC LTD KURNOOL.
Baby Doctor
baby Soap
HE-MAN
Ayurveda for Skin Care
Enriched with Ashwagandha & Aloe Vera Extracts
NEW
Royal
Rose
Delicate Rose Perfume
Cool
Festive Collection
Quality & Price Everlasting...
A Quality Product from
SHAUKAT ADS
9848120666